దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ వివాహాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984

చైతన్య కాలేజ్

Cell: 93908 22625

ONE SITTING (For Discontinued)

B.Tech, M.Tech, Diploma

M.B.A, M.C.A, M.Sc, M.A.

B.A, B.Com, B.Sc, B.B.A,

U.G.C. Recog. Universities

10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B

విజయవాడ	సంపుటి : 24	సంచిక : 314	ది. 26-2-2026	గురువారం	పేజీలు : 8	వెల : రూ.1/-
VIJAYAWADA	Vol.No : 24	Issue No : 314	Date : 26-2-2026	Thursday	Pages : 8	Rs.1/-

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు బ్లూప్రింట్

● ఈ ఏడాది జూలైకి వెలిగొండ తొలిదశ పూర్తి చేసి నీళ్లు ● మార్కాపురం జిల్లాతో దశాబ్దాల కల సాకారం.. రూ.50 కోట్లతో కలక్టరేట్ ● జిల్లా ఏర్పడ్డాక తొలిసారి వెళ్లిన ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం ● గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చేశారు ● వెలిగొండపై వైసీపీ డ్రామాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన ● మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ కళకళ బహిరంగ సభా వేదికలో సీఎం

మార్కాపురం,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఈ ఏడాది జూలై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని సీఎం వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని సీఎం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ...'గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

శంకుస్థాపనతో పాటు ప్రారంభించే అవకాశం నాకే వచ్చింది..

1996,మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్ళారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలుగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి. గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టుకు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు వ్యయం చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం.

రాష్ట్ర భవిత మీరే..చరిత మీదే

● అమ్మలాంటి తెలుగు భాషను మరవొద్దు

● అసెంబ్లీ లాబీలో విద్యార్థులతో విద్యా మంత్రి లోకేష్ సంభాషణ

అమరావతి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పిల్లలే రాష్ట్ర భవిత అనీ, రాబోయే కాలంలో చరిత్ర సృష్టించేది నేటి విద్యార్థులేనని, ఇంగ్లీషులో చదువుకుంటున్నా, అమ్మలాంటి తెలుగుభాషను మరువొద్దని విద్యా మంత్రి నారా లోకేష్ సూచించారు. అసెంబ్లీ చూడటానికి బుధవారం వచ్చిన సత్తెనపల్లి నియోజకవర్గం సుగాలి జెడ్పీ హైస్కూలు విద్యార్థులతో లాబీలో మంత్రి మాట్లాడారు. -అసెంబ్లీ చూడటం ఎలా వుంది? మీరు చూస్తున్నప్పుడు అసెంబ్లీలో ఏ అంశంపై చర్చ జరిగింది?- అని ప్రశ్నించారు. అసెంబ్లీ కార్యకలాపాలు ప్రత్యక్షంగా చూడటం వల్ల చాలా విషయాలు తెలిశాయని, తాము చూసిన చర్చను లోకేష్‌కు వివరించారు. కెరీర్, ఎడ్యుకేషన్ కోసం ఇంగ్లీషులో నైపుణ్యం కనబరుస్తూనే.. మాతృ భాష తెలుగును మర్చిపోవద్దని పిల్లలకు హితబోధ చేశారు. విదేశాల్లో ఎక్కువ కాలం చదువుకోవడం వలన మొదట్లో తెలుగు రాక తాను ఇబ్బంది పడిన విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ప్రభుత్వం ఇస్తున్న యూనిఫామ్ ఎలా ఉంది? టీచర్లు పాఠాలు ఎలా చెబుతున్నారు? మధ్యాహ్నం భోజనం రుచిగా ఉంటుందా? రాగిజావ అందుతోందా? అని అడిగి తెలుసుకున్నారు.

అరాచక పాలనపై ప్రభుత్వాన్ని గల్లా పట్టి నిలదీస్తాం

● పేరుకే ప్రజా పాలన.. రాష్ట్రంలో సాగుతున్నది అరాచక పాలన ● "కుమ్మెర" ఘటన మాటలకు అందని మహావిషాదం ● నిందితులకు అండగా నిలిచిన రాజకీయ నాయకుల పై కేసులు పెట్టాలి ● దేవుడి దర్శనం కోరితే రజక కుటుంబం పై దాడి చేస్తారా...? ● బాధితులు ఫిర్యాదు చేస్తే వారిపైనే కేసులు పెడతారా ● కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబం పై దాడి మాయని మచ్చ

● నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కుమ్మెర బాధితులను పరామర్శించి ప్రసంగించిన కేటీఆర్

నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కుమ్మెర ఘటనలు రెండు నెలల చిన్నారిని కోల్పోయిన కుటుంబం చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం కేటీఆర్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన విషయాలను బాధితులు చంద్రకళ, గణేష్, మౌనిక లను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని న్యాయం జరిగే వరకు పోరాడుతామని కేటీఆర్ భరోసా అందించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర మల్లన్న జాతరలో దర్శనం కోరిన చంద్రకళ కుటుంబాన్ని అధికారం,రాజకీయ అహం, స్థానిక ఎమ్మెల్యే అండలు చూసుకుని వేలాదిమంది ప్రజల సమక్షంలో ఆ కుటుంబాన్ని సూటిపోటి మాటలతో అవమానించడమే కాకుండా ఈ విషయాన్ని ప్రశ్నించిన చంద్రకళ కుమారుడు గణేష్ ను జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొబ్బరికాయల దుకాణంలో తీసుకువెళ్లి 8 మంది విచక్షణారహితంగా బండ బూతులు తిడుతూ... చంద్రకళ మౌనిక గణేష్ లపై దాడికి దిగడమే కాకుండా... తన రెండు నెలల చిన్నారి ముఖం చూసి అయినా తన భర్తను వదిలి పెట్టాలని కాళ్ళ వేళ్ళపడి తన కూతురిని శ్రీనివాస్ రెడ్డి తుకారాంరెడ్డి తదితరుల కాళ్లపై చిన్నారిని పెట్టి వేడుకుంటుండగా అదే కాలితో దయా దాక్షిణ్యం లేకుండా తన్నడం ద్వారా చికిత్స పొందుతూ రెండు నెలల చిన్నారి ప్రాణాలు వదిలిందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన తనను కలిచి వేసిందని బాధితుల నోటితో వారి మాటలు వింటుంటే కళ్ళు చెమర్చాయి అన్నారు.అహంకారంతో కొట్టిన కుమ్మెర సర్పంచ్ ఇతర ఏడుగురిపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని వారిని శిక్షించకపోతే అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ లో జరుగుతున్న అరాచక పాలనపై నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో సాగుతున్నది పేరుకే ప్రజా పాలన అని... సాగుతున్నది మాత్రం అరాచక పాలన అని కేటీఆర్ దిగబట్టారు. కుమ్మెర ఘటన మాటలకు అందని మహావిషాదమని నిందితులకు అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇతర రాజకీయ నాయకులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పుట్టపాక మహేంద్ర నాథ్ పుట్టిన గడ్డలు ఇంతటి దుర్మార్గం చోటుచేసుకుని సామాజిక న్యాయం పుట్టిన గడ్డపైనే ఇలాంటి కుల వివక్షతో కూడిన దుర్మార్గపు దాడి హత్య జరగడం అమానుషమన్నారు. పసికందులు చంపిన మానవ మృగాలకు శిక్ష పడాలని అందుకు అవసరమైన అన్ని సెక్షన్ లలో నిష్పక్షపాతంగా పోలీసులు కేసులు నమోదు చేసి నిందితులను అందరిని వెంటనే అరెస్టు చేసి తమ నిజాయితీని చాటుకోవాలని పోలీసులకు సూచించారు. పోలీసులు అధికార పార్టీ కి ఆ పార్టీ నాయకులకు గులాములుగా మారి పోలీసు యూనిఫారంకు గౌరవం లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18వ తేదీన ఘటన జరిగితే అదే రోజు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వస్తే బాధితుల దరఖాస్తులు పక్కనపెట్టి సదరు డి.ఎస్.పి అధికార పార్టీకి చెందిన కుమ్మెర సర్పంచ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చి కౌంటర్ ఫిర్యాదులు తీసుకొని బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించి పోలీసులు కాంగ్రెస్ పార్టీ పట్ల తమకు ఉన్న విధేయతను చాటుకున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని కేటీఆర్ ఆరోపించారు.

ఉద్యోగాలపై ఏఐ, నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలపై చర్చ

● ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై వారి మధ్య చర్చ

● రాష్ట్రాన్ని తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాల్సి ఉందన్న సీఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యుడు శంతను నారాయణ్ హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఉద్యోగాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం, నైపుణ్యాభివృద్ధి, తెలంగాణను తయారీ కేంద్రంగా మార్చడం, గ్లోబల్ ట్రెండ్స్, గ్రీన్ ఎనర్జీ, కొత్త అవకాశాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వపరంగా ఏం చేయాలనే అంశాలపై కూడా వారి మధ్య చర్చ జరిగింది. కృత్రిమ మేధను సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై శంతను నారాయణ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణను తయారీ కేంద్రంగా నిలబెట్టడానికి కీలక కంపెనీలను ఆకర్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్..

ప్రభుత్వానికి కార్మికులు డెడ్ లైన్ ..!

హైదరాబాద్,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : తెలంగాణ ఆర్టీసీ కార్మికులు తమ చిరకాల వాంఛల పరిష్కారం కోసం మరోసారి పోరుబాట పట్టారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, జాయింట్ యాక్షన్ కమిటీ (జె. ఏ.సి.) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన కార్మికులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ, తమ సమస్యల పరిష్కారానికి మార్చి 13ను ఆఖరి గడువుగా నిర్ణయించారు. ఒకవేళ ఈ లోపు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే, మార్చి 18 నుండి సమ్మెకు వెళ్తామని వారు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఈ నిరసనలో ప్రధానంగా వినిపిస్తున్న డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయడం. గతంలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న జీతాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు కోరుతున్నారు. వీటికి తోడు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేపట్టాలని, రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన ప్రయోజనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గత కొంతకాలంగా సంస్థ లాభాల బాటలో పయనిస్తున్నా, తమ కష్టానికి తగిన ప్రతిఫలం అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవేళ కార్మికులు ప్రకటించినట్లుగా మార్చి 18 నుండి సమ్మె చేపడితే, రాష్ట్రవ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభించిపోయే ప్రమాదం ఉంది.

గ్రామ పంచాయితీ కార్యాలయము-మడక

పెడన మండలము.

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, పెడన మండలము, మడక గ్రామ పంచాయితీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు చేయుటకు ఆశక్తి గల అభ్యర్థుల నుండి ది.16-03-2026వ తేది ఉ.11:00 గం.ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును, స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మ.12:30గం.లకు హాజరైన టెండరు దార్ల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు 1 తగిన విలువతో హామీ పత్రము చెల్లించవలెను ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం	పని వివరము	టెండరు షెడ్యూల కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1)	PWS స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ.1000/-
2)	వీధి లైట్లు ఏర్పాటు చేయుటకు ఎలక్ట్రీషియన్-1	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ.1000/-
3)	పారిశుద్ధ్య పనులు-1	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ.1000/-

నోట్ :-

1. పంచాయితీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2. పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.

సం/- శ్రీమతి జోగి వెంకట లక్ష్మి, సర్పంచ్, గ్రామ పంచాయితీ-మడక

సం/- శ్రీ కె.రాజా, సెక్రటరీ, గ్రామ పంచాయితీ-మడక

గ్రామ పంచాయితీ కార్యాలయము-ఆముదార్లంక

చల్లపల్లి మండలము.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.02/2026 తేది.25.02.2026

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలము, ఆముదార్లంక గ్రామ పంచాయితీ ఈ క్రింది పని ని కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు చేయుటకు ఆశక్తి గల అభ్యర్థుల నుండి ది.05-03-2026వ తేది ఉ.11:00 గం.ల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును, స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మ.12:30గం.లకు హాజరైన టెండరు దార్ల సమక్షములో తెరవబడును. PWS స్కీం ట్యాంక్ ఆపరేటర్-1కి టెండరు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు లేదా తగిన విలువతో హామీ పత్రము చెల్లించవలెను ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం	పని వివరము	టెండరు షెడ్యూల కాలము	చెల్లించవలసిన ధరావత్తు
1)	PWS స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ.1000/-

నోట్ :-

1. పంచాయితీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2. పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.
3. గతములో అనుభవము ఉన్న వారికి ప్రాధాన్యము ఇవ్వబడును.

సం/- శ్రీ ఎంఎన్‌వి తిరుమలేష్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ-ఆముదార్లంక

గ్రామ పంచాయితీ కార్యాలయం-జి.కొండూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం : నిల్ తేది.25.02.2026

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ పంచాయితీ నందు ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ పనులు ఏజెన్సీ పద్ధతిపై నిర్వహించుటకు గాను ది.30-03-2026 ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు హాజరు కాబడిన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము		కాల పరిమితి	ధరావత్తు
1)	స్వీపర్లు	12	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ.1000/-
2)	ట్యాంక్ ఆపరేటర్లు	2		
3)	డ్రైవర్లు	2		
4)	ఫిట్టర్	1		

నోట్ :- కాంట్రాక్టు లేబరు స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వబడును. గత అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామ పంచాయతీ నిధులను బట్టి పేమెంట్లు చేయబడును.

సం/- శ్రీమతి మండల అరుణ, సర్పంచ్, జి.కొండూరు గ్రామ పంచాయితీ

సం/-శ్రీ ఏటుకూరి బసవలింగేశ్వరరావు, కార్యదర్శి, జి.కొండూరు గ్రామ పంచాయితీ

బీచ్ సాండ్ ఖనిజాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

•టైటానియం, రేర్ ఎర్త్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త దిశ : కొల్లు రవీంద్ర

విజయవాడ, ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్‌ను టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాలు రాష్ట్రానికి సహజ వరమని, వాటిని సమర్థవంతంగా వినియోగిస్తే భారీ పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతాయని పేర్కొన్నారు. ఖనిజాలను తవ్వి ఎగుమతి చేసే దశను దాటుకుని, రాష్ట్రంలోనే శుద్ధి, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి విలువ పెంపు గొలుసును నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విజయవాడ నోవోటెల్ లో "బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ , శాశ్వత అయస్కాంతాలు -- ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం: అవకాశాలు" అనే అంశం పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి కొల్లు మాట్లాడుతూ, టైటానియం, రేర్ ఎర్త్ పదార్థాలు రక్షణ, అంతరిక్ష, ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన రంగాలకు కీలకమని వివరించారు. భవిష్యత్ సాంకేతిక రంగాలన్నీ ఈ వ్యూహాత్మక ఖనిజాలపై ఆధారపడి ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు స్పష్టమైన విధానం, వేగవంతమైన అనుమతులు, భూకేటాయింపులు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని టైటానియం, రేర్ ఎర్త్ పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ , ప్రభుత్వ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని సతీష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ, దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విధాన స్థిరత్వం, స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్ర ప్రదేశ్ కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశ్రమల వాతావరణాన్ని రాష్ట్రంలో ఏర్పరచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. ఏపీఎండీసీ వైస్ చైర్మన్ , ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. శాస్త్రీయ తవ్వకాలు, సమర్థవంతమైన ఖనిజ వేరు చేసే యూనిట్లు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ముడి ఖనిజాల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వరకు ఏపీఎండీసీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది.

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన అభివృద్ధి కి చర్యలు

పెడన,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థాన అభివృద్ధి లో భాగంగా ఈ రోజున ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు దేవాదాయ శాఖ సహాయ స్థపతి పెద్దిరెడ్డి సతీష్ దేవాదాయ ఏ.ఇ అలుగు రాధిక కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించి సి జీ ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలను వేయుట జరిగింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కి ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులను సూచించగా స్పందించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దేవాదాయ శాఖ అధికారులను సి జీ ఎఫ్ నిధులతో ఆలయ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని కోరిన నేపథ్యంలో ఈ రోజున దేవాదాయ శాఖ అధికారులు ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనుల విషయంలో పలు సూచనలతో పాటు అందుకు అయ్యే అంచనాలను రూపొందించారు ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ల ప్రసాద్ సభ్యులు చందన నారాయణరావు బొడ్డు దీక్షనందుడు పడమట బలరాం ఇమ్మడి నాగపోతారావు కమ్మగంటి వెంకటేశ్వరావు తమ్మా భీమయ్య కొత్త నవీన్ కోరుమిల్లి వెంకటస్వామి వాసా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వెంకన్న కళ్యాణం పాల్గొన్న వైసీపీ పెద్దలు

విస్సన్నపేట,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని కలగర రామచంద్రపురం గ్రామంలో శ్రీ అలివేలు మంగ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు కనులారా వీక్షించి అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మాజీ రైతు సంఘం నాయకులు డి దామోదర రెడ్డి, కలగర గ్రామ సర్పంచ్ దేశ రెడ్డి రమా శ్రీనివాసరెడ్డి దంపతులు,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గద్దల మల్లయ్య, కొండ పర్వ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గొట్టిపూళ్ళ చంద్రశేఖర రావు, జిల్లా నాయకులు ప్రకాష్ కోట శ్రీనివాసరావు, కోపూరి తిరుపతిరావు, విస్సన్నపేట గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నెక్కలపు కుటుంబరావు, సాదుపాటి కోటేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత సేవా గుణం వైద్య విద్యార్థికి 42,000 వేలు ఆర్థిక సహకారం

హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే వైద్య విద్యార్థికి 42,000 ఆర్థిక సహకారం సగ్గూర్ కు చెందిన ఈడుపుగంటి జోజి కుమారుడు ప్రసాదు అమలాపురం మెడికల్ కాలేజీలో ప్రథమ సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థికి హనుమాన్ జంక్షన్ మానవతా 20,000 మానవతా సెంట్రల్ కమిటీ 10000,ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు కొండ్రెడ్డి సత్యనారాయణ 5000, గుర్రం శ్యామ్ కుమార్ 2000, ఉప్పలపాటి మారుతీ ప్రసాద్2000, కొలసాని రవికుమార్ 2000, బి సుధాకర్ 1000 మొత్తం 42,000 వేల రూపాయలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా విద్యార్థికి అందించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కొండ్రెడ్డి సత్యనారాయణ, కార్యదర్శి జెన్నావుల సత్యనారాయణ, సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరు వీర శేషగిరిరావు, పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, కడప సెంట్రల్ కమిటీ చైర్మన్ రామానుజుల రెడ్డి, హనుమాన్ జంక్షన్ అధ్యక్షులు బాణాల నరసింహారావు జిల్లా నుంచి వివిధ మండలాల బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి

తిరువూరు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : తిరువూరు (మం) చిక్కుళ్ళగూడెంలో జరిగిన చోరీ కేసును చేదించిన పోలీసులు. వృద్ధురాలైన ఉప్పు అనసూర్య మెడలో 40 గ్రాముల బంగారు నాన్తాడు చైన్ స్నాచింగ్నిందితుడు విజయవాడకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి (అసిస్టెంట్ లైన్మెన్) నంద సుభాష్ కావడం గమనార్హం..అదేవిధంగా దొంగతనానికి ఉపయోగించిన బైక్ గానుగపాడు గ్రామంలో కొట్టేసిన వైనం. బంగారంతో పాటు బైక్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఉద్యోగం చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై నేరాలకి పాల్పడుతున్న నంద సుభాష్.. నిందితుడ్ని లక్ష్మీపురం శివారులో అరెస్టు చేసినట్లు మీడియాకు తెలిపిన సీఐ కే.గిరిబాబు..ఈ సమావేశంలో ఎస్సై రాజు, ఐడి పార్టీ కానిస్టేబుల్ షేక్ ఖాసిం పాల్గొన్నారు..

కాకినాడలో పాలకేంద్రాలు హోటళ్లపై తనిఖీలు...

•రాజమండ్రి ప్రమాదం తర్వాత మేల్కొన్న అధికారులు...

కాకినాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : రాజమహేంద్రవరం కల్తీ పాల వ్యవహారం ఘటనతో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పాల కేంద్రాలు, హోటళ్లపై ఆహార నియంత్రణ అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నారు. జిల్లా అధికారి జీ. ఏ.బి నందా, సుబ్బారావు బృందం బుధవారం పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ సేకరించి లాబులకు తరలించారు.కాకినాడ గాంధీనగర్, సినిమా రోడ్డులో గల రైతుపాలు , కేశవ మిల్క్ కేంద్రాలలో అపరిశుభ్ర వాతావరణం గమనించారు. శాంపిల్స్ కలెక్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆహార నియంత్రణ అధికారి నందా మాట్లాడుతూ గ్రామాల నుండి సేకరించిన పాలను ప్యాకెట్ లతో విక్రయిస్తున్న కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఐస్ వినియోగించి పాలను నిల్వ చేయటం గమనించామనీ పాల కేంద్రాల్లో పాలు నిల్వలకు ఫ్రీజర్లు వినియోగించాలని, కాలం చెల్లిన ధర్మ కోల్ బాక్స్ లు వినియోగిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.పాల కేంద్రాలలో శాంపిల్స్ తీసుకుని ల్యాబ్ కు పంపించేస్తున్నామన్నారు. కెమికల్స్ వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆహార భద్రత చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పాలు తయారీకి పాల పౌడర్ వాడుతున్నట్లు గమనించి వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు.తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. పశు సంవర్ధక శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

అన్నా క్యాంటిన్‌లో లోపాలు లేకుండా నిర్వహించాలి

- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

కాకినాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : అన్నా క్యాంటిన్ నిర్వహణలో ఎటువంటి లోపాలు ఉండకూడదని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ సూచించారు. బుధవారం ఉదయం సర్పవరం జంక్షన్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటిన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటిన్‌లో అల్పాహారం తీసుకుంటున్న ప్రజలతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడారు. క్యాంటిన్ సమయానికి తెరుస్తున్నారా, ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది, ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమాధానాలతో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులతో మాట్లాడుతూ క్యాంటిన్ పరిసరాల్లో ఎటువంటి అపరిశుభ్రత కనిపించకూడదని, శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుతున్నదని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఏఈ రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

జెఇఈ మెయిన్ (బి.ఆర్క్)లో శారద విద్యాసంస్థల విద్యార్థిని ఘన విజయం

• ఆలిండియా 10వ ర్యాంకు • రాష్ట్రంలో ప్రథమ స్థానం



విజయవాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : 2026 సంవత్సరానికి సంబంధించిన జెఇఈ-మెయిన్ (బి.ఆర్క్) పరీక్షా ఫలితాలలో విజయవాడ మొగల్రాజపురంలో ఉన్న శారద విద్యాసంస్థల విద్యార్థిని వి. శరణ్య అశ్విని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఆమె 99.95 పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో ఆలిండియా 10వ ర్యాంకును, రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించి సంస్థకు కీర్తి తెచ్చింది. ప్రస్తుతం ఆమె సీనియర్ ఇంటర్ ఎం.పి.సి చదువుతోంది. ఈ సందర్భంగా శారద విద్యాసంస్థల చైర్మన్ డా. వై. రమేష్ బాబు మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర స్థాయిలో తమ విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఇలాంటి ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఇక అదే పరీక్షలో విద్యార్థిని షేక్ ఫజా 99.43 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచిందని తెలిపారు. సంస్థ యం.డి వై. శారదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా లక్ష్యాన్ని నిర్ణయించుకొని క్రమశిక్షణతో చదివితే జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రణాళికాబద్ధమైన బోధన విధానంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. కళాశాల అడ్వైజర్ ఈ.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ బోధన అందిస్తున్నామని చెప్పారు. వారాంత, మాసాంత పరీక్షలు, సందేహ నివృత్తి తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వివరించారు. కళాశాల జి.యం. జి.వి. రావు మాట్లాడుతూ శరణ్య అశ్విని, షేక్ ఫజాతో పాటు మరికొందరు విద్యార్థులు కూడా 97 పర్సంటైల్‌కు పైగా సాధించి ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు.

శ్రీసిటీ పరిశ్రమచే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణి

తిరుపతి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాకవర్ట్ పరిశ్రమ వితరణతో ఇరుగుళం, మాదనపాళెం, అరవపాలెం జడ్పీ హైస్కూళ్ల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షా సామగ్రి పంపిణి చేశారు. మార్చి 16 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, పరీక్షలు వ్రాయడం కోసం ఒక్కో విద్యార్థికి ఒక రైటింగ్ ప్యాడ్, రెండు పెన్నులు, జామెంట్రీ బాక్స్ చొప్పున మొత్తం 130 మంది విద్యార్థులకు మెటీరియల్ అందచేశారు. ఆయా స్కూళ్ల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో రాకవర్ట్ ప్లాంట్ హెడ్ శ్రీరామ్, కంపెనీ సిబ్బంది చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. రాకవర్ట్ చొరవను అభినందించిన శ్రీసిటీ డైరెక్టర్ (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రాంత ప్రభుత్వ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థికి అన్ని రకాల విద్యావసతులు అందాలన్న లక్ష్యంతో స్థానిక పరిశ్రమల భాగస్వామ్యంతో తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సహకారం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం శ్రీసిటీ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ, శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

క్షేత్రస్థాయి పర్యటన ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదం

- కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

కాకినాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : కాకినాడ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్డు అక్రమణలు, మౌలిక వసతుల లోపాలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు ఎంతో దోహదపడుతున్నాయని నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన డిమార్ట్ ప్రాంతంలోని శ్రీవిద్యా కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో ఉన్న వివిధ సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డిమార్ట్ వీధిలో రహదారిని ఆక్రమించి బట్టికొట్లు ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వివరించారు. దీనిని గమనించిన కమీషనర్, రోడ్డును అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బట్టికొట్లను తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే కాలనీలో నగరపాలక సంస్థకు చెందిన స్థలం ప్రహారీ లేకుండా ఉండటాన్ని గుర్తించిన కమీషనర్, ఆ స్థలాన్ని పరిరక్షించేలా వెంటనే ప్రహరిగోడ నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి శ్రీవిద్యా కాలనీ నగరపాలక సంస్థ పార్కును సందర్శించిన కమీషనర్‌కు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పార్కును అభివృద్ధి చేసిన విధానాన్ని వివరించారు. పార్కులో ప్రజలకు సౌకర్యంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, చిన్నపిల్లలు ఆడుకునేందుకు క్రీడ సామాగ్రిని ఏర్పాటు చేయాలని, త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమీషనర్ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "హ్యాపీ సండే" కార్యక్రమాన్ని శ్రీవిద్యా కాలనీలో నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని కమీషనర్ వెల్లడించారు. ప్రజల భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఏఈ రత్నమాల, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శ్రీవిద్యా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ గూడవర్తి సత్యమూర్తి, ఎ. లక్ష్మీనారాయణ, కె. నరసింహారావు, ఎన్. సత్యనారాయణ, రామకృష్ణ, బాబురావు, సూరిబాబు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని ఎన్.ఏ.సి.కళ్యాణ మండపంలో శాసన మండలి మాజీ సభ్యులు, బీసీ నేత, అజాత శత్రువు దివంగత ఐలాపురం వెంకయ్య కి నివాళులు అర్పిస్తున్న సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు.

-విజయవాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) :

జాతీయ పంచాయతీ అవార్డుల పోటీలో సీతంపేట గ్రామం ఎంపిక

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,జాతీయ పంచాయతీ అవార్డులు 2023--24లో భాగంగా పచ్చదనం--పరిశుభ్రత విభాగంలో సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామం ఎంపిక కావడం జిల్లా అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాల్లో సాధించిన పురోగతికి గుర్తింపుగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం కలెక్టర్ సీతంపేట గ్రామాన్ని సందర్శించి పారిశుధ్య చర్యలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీలు, ఇంకుడు గుంతలు, ఇంటింటి మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయ సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిలో నిర్మించిన మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, బహిరంగ విసర్జనకు చేయరాదు అని గ్రామస్థులకు సూచించారుప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీలు ఎక్కడా మూసుకుపోకుండా తరచుగా శుభ్రపరచాలని, ఇంకుడు గుంతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పురుషులు, మహిళలకు వేర్వేరు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారుగ్రామంలో పచ్చదనం విస్తరించేందుకు విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు పెంచి ప్రతి వీధిలో, ఖాళీ ప్రదేశాలలో, పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సీతంపేట గ్రామం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రామ లైబ్రరీలో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన అధ్యయన సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల వెంట ఉన్న గుంటలను సరిచేయడానికి అవసరమైన రోలర్‌ను అందజేస్తామని హామీ ఇచ్చారు. బయోచార్ తయారీ చేసి వచ్చిన బొగ్గుని డ్రైనేజీలలో చల్లడం ద్వారా డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉంటాయి అని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.త్వరలో జాతీయ స్థాయి పరిశీలన బృందం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో, పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పరిరక్షణ, మౌలిక సదుపాయాల సంరక్షణలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ ప్రసాద్, శిక్షణ డి పి ఓ అనూష, ఎంపీడీవో భారతి, ఎంపీఓ శ్రీనివాస్, డిఎల్పిఓ ప్రభాకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో పలు వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 25):ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన పలు వివాహ వేడుకలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఛత్రపతి కాలనీలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డికి ఘన సన్మానం.

ఎల్బీనగర్/ వార్తప్రభ (ఫిబ్రవరి 25):హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఛత్రపతి కాలనీలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని కాలనీవాసులు ఆత్మీయంగా సన్మానించారు.కాలనీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తిస్తూ కృతజ్ఞతాభిమానాలు తెలిపారు.సీసీ రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల,వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన కృషి ప్రత్యేకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందన్నారు.ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ,.. ప్రజల విశ్వాసమే తనకు బలం అని, భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి కట్టుబడి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

● దోమల నివారణలో విఫలమైతే సహించేది లేదు! ● గల్లీ గల్లీలో ఫాగింగ్ చేయాలని డిమాండ్. ● కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదు: పీసరి కృష్ణారెడ్డి. ● ప్రశాంతంగా నిద్రపోలేని స్థితిలో బస్తీ వాసులు.. ● అధికారులకు మెమొరాండం

దుండిగల్, ఫిబ్రవరి 25, (వార్తాప్రభ) :మున్సిపల్ పరిధిలో దోమల ఉధృతిని అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ దుండిగల్ సర్కిల్ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. బిజెపి సర్కిల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

అర్ధరాత్రి నిద్ర కూడా లేని పరిస్థితి! ఈ సందర్భంగా పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, మీడియా ద్వారా సమస్యను వివరించినా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్.. పార్టీలు మారినా పాలనలో మార్పు రాలేదని, కేవలం 'కలెక్షన్ల' మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. పూర్వం ఓపెన్ డ్రైనేజీలు ఉన్నా దోమలు ఉండేవి కావని, నేడు ఇంట్లో ఐదు నెంబర్ ఫ్యాన్ వేసుకున్నా దోమల దాడి భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల వల్ల బస్తీ వాసులు ఆరుబయట కూర్చోలేక, ఇంట్లో నిద్రపోలేక మానసిక ప్రశాంతత కోల్పోతున్నారని పేర్కొన్నారు. కేవలం మెయిన్ రోడ్లకే పరిమితం కాకుండా ప్రతి గల్లీలో, ప్రతి గేటెడ్ కమ్యూనిటీలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కు ఈ మేరకు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏ. మల్లేష్ యాదవ్, ధమ్మగారి ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా, ప్రధాన కార్యదర్శి తురాయి భాను గౌడ్, మున్సిపల్ కార్యదర్శి తలారి రాజ్ కుమార్, నాగమణి, అతిల్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల వందనం!!

● కార్పొరేటర్ రజినికి ఘన సన్మానం ● ప్రజారోగ్య వారధులు మీరే ● 29వ డివిజన్ అభివృద్ధికి కలిసి కష్టపడదాం

పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)29వ డివిజన్ అభివృద్ధికి కలిసి కష్టపడదాం అని ఆ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని అన్నారు. ఈ మేరకు బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 29వ డివిజన్ కార్పొరేటర్ గా ఘన విజయం సాధించిన నిమ్మరాజుల రజినిని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మికులు ఆమెను పూలమాలలు, శాలువాతో సత్కరించి మిఠాయిలు పంపిణీ చేయగా, అనంతరం ఆమె మాట్లాడుతూ..... ప్రజల ఆరోగ్య సంరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. డివిజన్ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు సురక్షితంగా ఉంటారని, కార్మికుల అంకితభావం వల్లే ఇది సాధ్యమవుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఎన్నటికీ మరువలేమని, వారికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇస్తూ అందరం కలిసికట్టుగా డివిజన్ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్, సూపర్‌వైజర్ తో పాటు పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి గనిలో ప్రమాదం!!

● బొగ్గు పెల్లలు పడి కార్మికుడికి గాయాలు ● జడీకే 11వ ఇంక్లైన్‌లో సైడ్ ఫాల్ ● ప్రాణాపాయ స్థితిలో కోల్ కట్టర్ ఐలయ్య ● కార్మికుల ప్రాణాలతో చెలగాటం ● యాజమాన్యం నిర్లక్ష్యంపై నిప్పులు ● మైకులకే పరిమితమైన రక్షణ చర్యలు? ● ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ.. ప్రాణాలపై లేదా? ● తీవ్రస్థాయిలో కన్నెర్ర చేస్తున్న కార్మిక సంఘాలు

పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 11వ ఇంక్లైన్ గనిలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదం యాజమాన్యం నిర్లక్ష్యాన్ని మరోసారి బయటపెట్టింది. గనిలో బ్లాస్టింగ్ నిర్వహించిన అనంతరం ఐలయ్య అనే కోల్ కట్టర్ కార్మికుడు 'చెటాయి' పనులు చేస్తుండగా, అకస్మాత్తుగా సైడ్ ఫాల్ కావడంతో నడుము, కుడి కాలుపై బొగ్గు పెల్లలు పడి ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న గని సిబ్బంది ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో పలు కార్మిక సంఘాల డిమాండ్ మేర మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ ఘటనపై కార్మిక సంఘాలు తీవ్రస్థాయిలో కన్నెర్ర చేస్తున్నాయి, యాజమాన్యానికి కార్మికుల ప్రాణాలంటే లెక్కలేకుండా పోయిందని, రక్షణ చర్యలు కేవలం మైకుల్లో ప్రచారాలకే పరిమితమవుతున్నాయని మండిపడుతున్నాయి. గనిలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని అలాగే ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, గనుల్లో పూర్తిస్థాయి భద్రత కల్పించాలని కార్మిక లోకం, సంఘాలు డిమాండ్ చేస్తోంది.

క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి అభినందనీయం

టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (వార్తాప్రభ):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల క్రీడాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గతవారం గచ్చిబౌలి స్టేడియం లో జరిగిన సీఎం కప్పు కరాటే పోటీల్లో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు గోల్డ్ మెడల్ ఒకరు బ్రాంజ్ మెడల్ సాధించారు.అండర్ 17 విభాగంలో మహమ్మద్ జుబేర్ 55 కిలోలు ,18 ప్లస్ విభాగంలో సిహెచ్.సంజయ్ 60 కేజీలు గోల్డ్ మెడల్స్ 18 ప్లస్ విభాగంలో బిహెచ్.నమ్రత 61 కేజీ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. విజేతలైన వారు మంగళవారం బండి రమేష్ ని హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఆయన శాలువా కప్పి సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మ రక్షణ తో పాటు పురుషులకు స్వీయ రక్షణలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి కబాడీ కరాటే తో పాటు ఇతర ఆటలు ఆడటం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగ ఉంటుందన్నారు.విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతి సైతం అందజేసింది అన్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన స్థానికుడు అబ్దుల్ బాకీనీ రమేష్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చూపిస్తాం

బాలానగర్ బిజేపీ శ్రేణులు.

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25(వార్తాప్రభ):తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సమక్షంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు,బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కి చెందిన అత్తికారి మల్లేష్,అర్జున్,రాజులు,సురేందర్, బాలస్వామి ముదిరాజ్,కుమార్ గౌడ్,అనిల్,నాగరాజు,వినోద్ సాగర్,నాగరాజు సాగర్ బిజెపి పార్టీతీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల మధు ఆధ్వర్యంలో యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్,సీనియర్ నాయకులు జీడిమెట్ల రమేష్,శంకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,కొత్తూరు రమేష్, శివరంజని, రూప, బల్విందర్ సింగ్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు 10వేల రూపాయల నగదును అందజేస్తా

మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లు అందజేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

జవహర్ నగర్, ఫిబ్రవరి 25:(వార్తా ప్రభ)పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాల పేరిట 10,000 వేల రూపాయల నగదును అందజేస్తానని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోట శ్రీనాథ్ గుప్తా, గడ్డమీది విజయ్, ప్రధానోపాధ్యాయుడు మమ్మద్ ఖాజా మొయినుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో 'తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం'కు శ్రీకారం

ఎల్బీనగర్/వార్తప్రభ(ఫిబ్రవరి 25):రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం" కార్యక్రమాన్ని మార్చి 3వ తేదీ ఉదయం నాగోల్‌లోని పీ.ఏం.ఆర్. గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళలు పార్టీలకు అతీతంగా భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణలో పలువురు సీనియర్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

ఖాదీ మహోత్సవం 2026 లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ):మాధాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న ఖాదీ మహోత్సవ్ 2026 సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.ఈ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు సంగారెడ్డి నుండి విచ్చేసిన జ్యోతి కులకర్ణి మరియు పూజ శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అద్భుతంగా సాగింది.నర్సింహాష్టకం,ఇదిగో భద్రాద్రి, ముద్దుగారేయ్ యశోద,కౌతం, కళింగ నర్తన తిల్లానా,కృష్ణ శబ్దం, గణపతి తాళం,మరకత,భో శంభో వంటి అంశాలను ప్రదర్శిస్తూ కళాకారులు తమ నృత్య నైపుణ్యాన్ని చాటుకున్నారు.రమ్యిక,సూర్యనాశి, అశ్విక,పూజ,అనన్య,వర్ష,మాదబీవి,జ్యోతి,వైష్ణవి,రితిక,వర్షిణి, భవిష్య,హరిణి,సాయి జ్ఞాపిక తదితరులు సమన్వయంతో కూడిన సమూహ నృత్యాలతో ప్రేక్షకులను మెప్పించారు.

ఎడిటోరియల్

పవన్ జిల్లాల పర్యటన ... ముహూర్తం పెట్టేశారా... !

జనసేన అధినేత పవన్ కల్యాణ్.. జిల్లాల పర్యటన మరోసారి వాయిదా పడింది. దీనిపై పార్టీ కార్యాలయ వర్గాలు అత్యంత విశ్వసనీయంగా చెబుతున్న సమాచారం మేరకు.. ఏప్రిల్ చివరి వరకు పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన ఉండదని సమాచారం. వాస్తవానికి ఈ ఏడాది జనవరి నుంచి జిల్లాల్లో పర్యటిస్తానని గత ఏడాది నిర్వహించిన పార్టీ ప్లీనరీలోనే పవన్ ప్రకటించారు. అటు పార్టీ పరంగా.. ఇటు ప్రజల పరంగా కూడా కార్యక్రమాలు పర్యవేక్షిస్తానని చెప్పారు.కానీ, ఈ పర్యటన వాయిదా పడింది. తాజా సమాచారం మేరకు.. ఏప్రిల్ చివరి వారంలో పవన్ కల్యాణ్ జిల్లాల పర్యటన ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. కేవలం జిల్లాల్లోనే కాకుండా.. గ్రామాల్లోనూ పవన్ పర్యటించనున్నారు. అయితే..ఈ వాయిదా వెనుక అభివృద్ధి కార్యక్రమాలే కారణంగా ఉన్నాయని పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం పంచాయతీ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో మౌలిక సదుపా యాల పనులు జరుగుతున్నాయి.ముఖ్యంగా రహదారుల నిర్మాణం జోరుగా సాగుతోంది. వీటిని పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. అంతేకాదు.. స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న పనులకు.. తన పర్యటనతో విఘాతం కలుగుతుం దని పవన్ కల్యాణ్ అంచనా వేస్తున్నారు. అందుకే.. వాయిదా వేసుకున్నట్టు తెలుస్తోంది. దీనికితోడు.. ఏప్రిల్ మొదటి వారంలో ఎలాగూ.. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఈ నేపథ్యంలో అప్పుడు ఒకేసారి పర్యటనలు చేస్తే బెటర్ అన్న ఆలోచన ఉంది.మరోవైపు.. పార్టీలో ప్రస్తుతం సభ్యత్వ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. నాయకులు నెమ్మదిగా కదులుతున్నారు. వచ్చే నెల నాటికి సభ్యత్వ కార్యక్రమం మరింత జోరుగా జరుగుతుందని లెక్కలు వేసుకున్నారు. ఈ క్రమంలో మార్చిలో పర్యటన పెట్టుకుంటే.. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కూడా ఆటంకం కలిగే అవకాశం ఉందని అంచనా వేసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఏప్రిల్ చివరి వారం అయితే.. అందరికీ బాగుంటుందని భావిస్తున్నట్టు జనసేన కేంద్ర కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి - తెలుగుదేశం పార్టీ విస్తరణే లక్ష్యం

ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి --తెలుగుదేశం పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం" అని ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు ఇతర టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. త్వరలో శుభముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూనికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారుఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండా---పార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో గొల్లపూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు , ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, , టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి బస్తిపాటి నాగరాజు

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజుగురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దావెంకన్నతో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపి బస్తిపాటి నాగరాజు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. . అనంతరం వీరంతా కాసేపు మార్చిలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడుకున్నారు.

హోం మంత్రి వంగలపూడి అనిత కలసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

అమరావతి ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మంత్రి వంగలపూడి అనితను ఎమ్మెల్యే పరిటాల సునీత కలిసి పలు అంశాలపై చర్చించారు. రామగిరి మండల కేంద్రంలోని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ క్వార్టర్స్, 12 పోలీస్ స్టాఫ్ క్వార్టర్స్ అసంపూర్తిగా ఉన్నాయని, వాటి మరమ్మతులు, 150 మీటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణం, 100 మీటర్ల రోడ్డు సౌకర్యం, రామగిరి పోలీస్ స్టేషన్ మరమ్మతుల కోసం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.

చిరునవ్వుల చిన్నారులు

చిరునవ్వుల పసి పిల్లలు
పరిమళించు సిరిమల్లెలు
సదన మందిరంలోన
కాంతులీనే దివ్వెలు
ముద్దులొలుకు చిన్నారులు
ముద్దబంతి కుసుమాలు
శ్రద్ధగా చదివిస్తే
వృద్ధికవుతారు బాటలు
రేపటి భారత పౌరులు
భరతమాత వారసులు
దేశభక్తి నేర్పిస్తే
దేశానికి సైనికులు
కల్మషం లేని పిల్లలు
కడు కరుణాంతరంగులు
కల్లాకపట మరుగని
కన్పించే ఇల వేల్పులు
మాటలేమో సత్యాలు
మనసులేమో ముత్యాలు
వారే వారే పిల్లలు
వసుధలోన వజ్రాలు
నోటి మాట తేనెజల్లు
నింగిలోని హరివిల్లు
చిన్నారులు ఇంటిలో
తారకలే మింటిలో

-గద్వాల సోమన్న,
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,సెల్:9966414580

పురమిత్ర యాప్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించండి

విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) పన్నులు సులభంగా చెల్లించేందుకు మరియు ప్రజల సమస్యలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేక యాప్- "పురమిత్ర" ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ప్రజలు తమ సమస్యను అధికారులకు తెలియ చేయవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో పురమిత్ర యాప్ పై ప్రజలందరికీ తెలియజేయాలని, వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల సమస్యలను ఇంటి వద్దనే ఉంటూ యాప్ ద్వారా అధికారులకు తెలియజేయవచ్చని, అధికారులు వెంటనే స్పందించి ఆ సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని, అంతేకాకుండా ఇంటి వద్దనే ఉంటూ వారు పన్ను చెల్లింపులకు ఈ యాప్ ని వినియోగించవచ్చని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ (ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్థితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, (డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలి

ఎంపీ కేశినేని శివనాథ్
రాయనపాడులో శ్రీ సోమేశ్వర స్వామి వారి శివ మందిరంలో విగ్రహా ప్రతిష్ట హోత్సవం

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి): రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో చెరువు వద్ద నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి శివాలయంలో బుధవారం నిర్వహించిన శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలను అభినందించారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని ఎంపీ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయనపాడు సర్పంచ్ కాటంనేని పూర్ణ, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలంనేని సాంబశివరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మ శేఖర్,జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి గ్రామ టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అంతర్జాతీయ హిందీ ఒలింపియాడ్ లో కృష్ణ కిశోర్ విశిష్ట ప్రతిభ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి): అంతర్జాతీయ హిందీ ఒలింపియాడ్ – 2025 పరీక్షలో సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థి టి.కృష్ణ కిశోర్ 9వ స్థానం సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచాడు. ఢిల్లీలో ఈ నెల 22న నిర్వహించిన కార్యక్రమంలో లడాక్ లెఫ్టనెంట్ గవర్నర్ కవింద్ర గుప్తా ఘనంగా సత్కరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బైజయంతి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో విజయం ఆ విద్యార్థి కృషి, పట్టుదల, హిందీ భాషపై ఉన్న పట్టుకు నిదర్శనమన్నారు. అంతర్జాతీయ హిందీ ఒలింపియాడ్ పరీక్షలో తమ పాఠశాలకు ఇది మొదటి గుర్తింపు కావడం గర్వకారణమన్నారు. ఈ విజయం పాఠశాల చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి కృష్ణ కిశోర్ ను యాజమాన్యం, ప్రిన్సిపాల్ బైజయంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అబ్బులు పరుస్తున్న మినప పంట 518 పైగా కాయలు.

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)తాడేపల్లి గ్రామంలో సూరపనేని రామకృష్ణ. (రామ్ తాత) శివ నాగ మల్లేశ్వరి అనే వ్యక్తి తన పొలంలో ఒక మినప చెట్టుకు రెండు వందల కు పైగా మినపకాయల తో ఆ ప్రాంత రైతులను అబ్బురపరుస్తుంది. ఆయన తండ్రి సుబ్రహ్మణ్యం వ్యవసాయ రైతుగా ఉండి, కుమారులు కూడా వ్యవసాయం లో మెళుకువలు నేర్పించి ఇతరులకు ఆదర్శంగా ఉంటూ కపటం లేని మనిషిగా నిస్వార్థ వ్యక్తిగా ఎదిగారు. ఈయనకు కోపదారీ సుబ్రహ్మణ్యం అనే పేరు కూడా ఉంది. తనతోపాటు పక్క రైతు కూడా బాగుండాలి అని భావించే వ్యక్తి. నాటి నుండి వ్యవసాయం పై మక్కువగా పలు రకాల వ్యవసాయ మొక్కలను సాగు చేస్తున్నారు. ఆయన మినప చెట్టుకు ఒక్కసారిగా 518 కి పైగా మినపకాయలు కాయడంతో గ్రామంలోని చుట్టుపక్కల రైతులు అభినందించారు.

మెడికల్ మాఫియానియంత్రణ కోసం ఈ నెల 28 న జరిగే ధర్నా జయప్రదం చెయ్యండి

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)మెడికల్ మాఫియా నిఅరికట్టాలని ఈ నెల 28 న తలపెట్టిన ధర్నా జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యులు టి పైడయ్య మెడికల్ మాఫియా ని నియంత్రణ చెయ్యాలని డిమాండ్... 49వ డివిజన్ ఆధ్వర్యంలో కార్మిక విజ్ఞాన సమితి కార్యాలయం లో డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో తాడి పైడయ్య మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందరిని ద్రాక్ష లాగా మారింది అని అన్నారు ఇవాళ పేద మధ్యతరగతి కుటుంబాలు వైద్యం చేయించుకోవాలి అన్న లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నారని అన్నారు జనరిక్ మెడిసిన్ పేరుతో వేల రూపాయలు మందులకే అవుతున్నాయని అన్నారు పేద మధ్యతరగతి కుటుంబాలకి వైద్యం మందులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని మెడికల్ మాఫియా అరికట్టాలని ఈనెల 28 న లెనిన్ సెంటర్ నందు జరిగే ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మార్చి 28న అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అని కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే కార్యక్రమం జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, డివిజన్ సహాయ కార్యదర్శిలు సాంసంగ్, కె భార్గవ్, కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, శ్రీరామ్, రవి, షైనీ, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు...

అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలి

విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు ఖచ్చితంగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాలాద్రి అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పంజా సెంటర్, జండా చెట్టు సెంటర్, వన్ టౌన్ నందు ఆకస్మికంగా తనిఖి నిర్వహించారు.హలీం స్టాల్స్ పెట్టుకున్న వారికి అగ్నిప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల సామాగ్రి ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటి వినియోగం తెలుసా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన నివారణ జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడమే కాకుండా వారిచే వారి పరికరాలను ఎలా ఉపయోగించాలో శిక్షణ ఇచ్చారు. కచ్చితంగా అందరూ సౌండ్ బకెట్స్, వాటర్ డ్రమ్ములు, ఫైర్ ఎక్సటింగుషేర్స్, పెట్టుకోవాలని, అగ్నిమాపక చర్యలు కచ్చితంగా పాటించాలని అక్కడున్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ పోటీలకు నిమ్రా మెడికల్ విద్యార్థి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి): ఇంటర్ యూనివర్సిటీ చెస్ (పురుషుల) పోటీలకు జూపూడి నిమ్రా మెడికల్ కళాశాల విద్యార్థి ఎంపికయ్యాడు. తమిళనాడులోని తిరుచిరాపల్లి భారతి దాసన్ యూనివర్సిటీలో మార్చి 2 నుంచి 6 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మరియు సిద్ధార్థ మెడికల్ కాలేజీ విజయవాడ సంయుక్తంగా నిర్వహించిన సెలెక్షన్స్ లో నిమ్రా మెడికల్ కళాశాల ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ పార్ట్ 2 విద్యార్థి నావీద్ ఫజల్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థి నావీద్ ఫజల్ ను కళాశాల డీన్ డాక్టర్ కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయరాం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సత్తార్ ఖాన్, అధ్యాపక బృందం బుధవారం అభినందించారు.

ది ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ అసోసియేషన్ 2026 సంవత్సరం డైరీ ఆవిష్కరణ

విజయవాడ, **ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చేనాయుడు ది ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు అసోసియేషన్ 2026 సంవత్సరం డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల సేవలు అమోఘమని కొనియాడారు. వచ్చిన ప్రతి ఒక్క జర్నలిస్టుని పలకరించి మీకేమైనా సమస్యలు ఉంటే త్వరితగతిన మీకు పరిష్కారం చూపిస్తా అని అన్నారు. ఎటువంటి అధైర్య పడవద్దని చెప్పి భరోసాని ఇచ్చారు.ఇలాగే మీ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పి కొనియాడారు.అలాగే 2026 జర్నలిస్టుల డైరీ ని ఆవిష్కరించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమములోది ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చందన మధు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం పూర్ణసర్వారావు,నాయకులు రామాల రాజేష్, మల్లేశ్వరరావు,రాజేష్,బాలకృష్ణ,అమృత మోహన్ మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

పురపాలక సంఘం చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి): రాబోవు వేసవికాలంలో మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో చెన్నుబోయిన చిట్టిబాబు ఆర్టీసీ కాలనీ, ఆంజనేయ నగర్, ఇతర ప్రాంతాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో తాగునీటి సమస్యలను పరిశీలించి, కొత్త పైప్‌లైన్ పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.మొత్తం రూ.35 లక్షల అంచనాతో ఈ పనులు చేపడుతున్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులతో ఆర్టీసీ డిపో ప్రాంతానికి రూ.10 లక్షలు, కాలనీ ప్రాంతానికి రూ.10 లక్షలు కేటాయించగా, డి ఎం ఎఫ్ టి నిధుల కింద ఆంజనేయ నగర్‌కు రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.కొండపల్లి మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభా మరియు వేసవిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పైప్‌లైన్ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు చైర్మన్ చిట్టిబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు తగిన నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణబాబు,మున్సిపల్ ఏఈ మోస్మీ గనియా,కౌన్సిలర్ చనుమోలు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పాస్ పుస్తకాలతో లంక భూములు విక్రయం

- తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన సామాజిక ఉద్యమ నేత హఫీజ్ ఖాద్రీ

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి): నకిలీ పాస్ పుస్తకాలతో లంక భూములను విక్రయిస్తున్న అక్రమార్కులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమ నేత హఫీజ్ ఖాద్రీ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. మండల పరిధిలోని దామూలూరులో ప్రభుత్వం పేదల సాగు కోసం ఇచ్చిన సర్వే నెంబర్ 129లో లంక భూములను బెంగళూరుకు చెందిన బడాబాబుకు విక్రయించేందుకు కొంతమంది బ్రోకర్లు సిద్ధమయ్యారని ఆరోపించారు. అసలు హక్కుదారులను కాదని నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి, అగ్రిమెంట్లు తయారు చేసి వాటి ద్వారా స్వలాభం పొందాలని చూస్తున్నారని చెప్పారు. లంక భూముల విషయంలో ఇంకా అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అసలు హక్కుదారులకు న్యాయం జరిగేలా చూడాలని, దోపిడీదారులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం.

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కు సంబంధించిన కీలక పనితీరు సూచికల వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కీలక పనితీరు సూచికల(కే.పి.ఐ) పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన కీలక పనితీరు సూచికలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేశామని, అందులో వారి వివరాలను పొందుపరచాలన్నారు. ఇదే చివరిసారిగా నివేదిక అడుగుతున్నామని ఇకపై ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సి పి ఓ ఉమాదేవి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డి ఈ ఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే జ్యోతి, జిజిహెచ్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వసతుల కల్పన తప్పనిసరి...

గుడ్లవల్లేరు:ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)విద్యార్థులకు తప్పనిసరిగా వసతులను కల్పించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సూచించారు. మండలంలోని కౌతవరంలో అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, హాజరు నమోదు, శుభ్రత, సౌకర్యాలపై సమగ్రంగా విచారణ చేశారు. సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం పరిశుభ్రంగా, సమయానికి అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన.

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి): మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు ఆదేశాల మేరకు, నగరాన్ని శుభ్రంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'స్వచ్ఛోత్సవ్ 2026' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు . ఇందులో భాగంగా బుధవారం స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చెత్త విభజన (సోర్స్,సిగ్రిగేషన్) పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ , హైజీన్) పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ముఖ్యంగా చేతులు కడుక్కోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు కీలక మెలకువలు నేర్పించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ యం. గోపాల్ రావు , 45 వ డివిజన్ ఇంచార్జ్ ఫణి , సానిటరీ ఇన్‌స్పెక్టర్లు శివ ప్రసాద్ , మహేష్ , శానిటేషన్ ఎ ఎన్వీరాన్మెంట్ సెక్రటరీలు , ఐజిసి టీమ్ సభ్యులు శ్రీకాంత్ పాల్గొని చెత్త నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. తడి, పొడి, హానికరమైన వ్యర్థాల ,ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్) చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఏ రకమైన వ్యర్థాలను ఏ రంగు డబ్బాలో వేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించి అవగాహన కల్పించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.

మచిలీపట్నం లో పట్టపగలు భారీ చోరీ

● 50 తులాలు బంగారం, 1.4 లక్షల నగదు చోరీ. ● బంగారం అంచనా విలువ 70 లక్షలు .

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధి సర్కార్ తోటలో భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు తలుపులు పగల కొట్టి చోరీకి పాల్పడ్డారని స్థానికులు వాపోతున్నారు సేకరించిన వివరాలు ప్రకారం గుడ్లవల్లేరు మండలం కౌతరం ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న నిమ్మగడ్డ మార్క్ రేట్ బుధవారం ఉదయం తన నివాసానికి తాళాలు వేసుకొని పాఠశాలకు వెళ్ళింది. ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఇంటి తలుపులు పగల కొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఉర్దూ పాఠశాలకు రంజాన్ మాసం కావడంతో ఉర్దూ పాఠశాలకు మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో ఉపాధ్యాయురాలు ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు పగలగొట్టి ఉండటంతో ఉపాధ్యాయురాలు ఇంట్లో చోరీ జరిగిందని నిర్ధారించి చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేసింది. చిలకలపూడి పోలీసులు క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్లతో దర్యాప్తు చేస్తున్నారు. చోరీ కాబడిన విలువ భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. దాదాపు 50 తులాల బంగారం, 1,40,000 నగదు, చోరీ జరిగినట్లు బంధువులు తెలిపారు. చోరీ కాబడిన బంగారం నేటి మార్కెట్ విలువ దాదాపు 70 లక్షల పై మాటేనని స్థానికులు తెలిపారు.

పౌరుడు ఒక సైనికుడిలా రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి

మొగులూరు ఎలిజిబెత్ రాణి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాల పై అవగాహన కోసం బాధ్యత పనిచేస్తున్న ఒక సంస్థ హర్ ఫర్ సె ఎక్ సైనిక్ పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు హెచ్ ఫౌండేషన్ సంస్థ కో చైర్మన్ మరియు మేనేజింగ్ ట్రస్టీ మొగులూరు ఎలిజిబెత్ రాణి. బుధవారం నాడు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో జానెట్ కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ 2003 సంవత్సరంలో సామాజిక బాధ్యత పనిచరణ లక్ష్యంతో ప్రజాబద్ధత పౌర బాధ్యత సమాజ శ్రేయస్సు కొరకు హెచ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, రహదారుల వినియోగం వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంకల్పంతో గ్రామాలలో సైతం అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక బాధ్యత గల పౌరుడు ముందుకు వస్తే... ప్రతి పౌరుడు ఒక సైనికుడిలా రోడ్డు భద్రతను కాపాడితే... ప్రమాదాలు తగ్గడం ఖాయం. ఇదే మా హెచ్ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు.సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలలో అవగాహన కల్పించడానికి ఒక చక్కని కార్యక్రమం చేస్తున్న హెచ్ సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఒక చక్కని కార్యక్రమం చేస్తున్నారని వీరికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రేఖా, స్వర్ణ, సోఫియా, ప్రత్యూష, పాల్గొన్నారు.

చేనేతకు 'అసెంబ్లీ' ఆదరణ

అమరావతి :ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) చేనేత వస్త్రాల అమ్మకాల పెంపుదలకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతమవుతున్నాయి. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లకు విశేష స్పందన లభిస్తోంది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ విప్ లు చేనేత వస్త్రాల కొనుగోలుకు ముందుకొస్తున్నారు. రోజూ ఆ స్టాళ్లను సందర్శిస్తూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. ఈ నెల 20 తేదీన చేనేత స్టాళ్లను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలకు చెందిన ప్రఖ్యాతగాంచిన చేనేత ఉత్పత్తులను ఆ స్టాళ్లలో అమ్మకానికి పెట్టారు. ఆనాటి నుంచి రోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విప్ లు ఆ స్టాళ్లను సందర్శిస్తున్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ...నిత్యం స్టాళ్లను సందర్శిస్తూ.. తోటి మంత్రులు, ఎమ్మెల్యేలతో చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేలా కృషి చేస్తున్నారు. బుధవారం కూడా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, ప్రశాంతిరెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు చేనేత స్టాళ్లను సందర్శించి వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత... చేనేత రెడీ మెడ్ దుస్తులు సహా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పొందూరు షర్ట్ లు, పంచెలు, కండువాలు, మాధవవరం, వెంకటగిరి, ధర్మవరం, రాజమండ్రి, ఉప్పాడ, బందరు, మానపల్లి పట్టు, సాధారణ చీరలను వారికి చూపించి కొనుగోలు చేయించారు. అసెంబ్లీ విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు సైతం స్టాళ్లలో చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం విశేషం. అసెంబ్లీలో ఏర్పాటు చేసిన స్టాళ్లకు విశేష స్పందన రావడంపై ఆయా జిల్లాల నేతన్నలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. సీఎం చంద్రబాబుకు, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి, మంత్రి సవితకు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ప్రభుత్వ విప్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

బందరు లో పాల కేంద్రాలపై విస్తృత తనిఖీలు

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాజమండ్రి కల్తీ పాల ఘటన నేపథ్యంలో కృష్ణాజిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పాల కేంద్రాలపై తనిఖీలు నిర్వహించాలని అధికారుల సూచన మేరకు బుధవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో మూడు, ఐదో డివిజన్ పాల కేంద్రాలలో అధికారులు తనిఖీ చేపట్టారు. చిలకలపూడి ప్రాంతంలో ఎస్ ఎస్ మిల్క్, జిల్లా పరిషత్ సెంటర్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుండి పాల శాంపిల్స్ ను సేకరించి వాటిని పరీక్షించడానికి ల్యాబ్స్ కి పంపించారు. ఈ పాల కేంద్రాలలో ఎమ్మార్పీ , ఎక్స్పైరీ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను గుర్తించి అధికారులు వాటిని డిస్ట్రాయ్ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కొన్ని పాల కేంద్రాలపై అధికారులు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి గోపాలకృష్ణ వినియోగదారులకు కొన్ని సూచనలు చేశారు. పాలు తనిఖీలను సులభంగా ఇంటిలోనే నిర్వహించుకోవచ్చు అని అన్నారు. అలానే పాల ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు వాటి నాణ్యతను , ఎక్స్పైరీ తేదీలను పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. పాల ఉత్పత్తులపై అనుమానాలు ఉన్న యెడల ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ తనిఖీలో మచిలీపట్నం వెటర్నరీ డాక్టర్ వీరంకి మధుబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య ప్రారంభించిన జంపాల సీతారామయ్య

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):మండల పరిధిలోని జూపూడి గ్రామంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య ప్రారంభించారు. వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా డాక్టర్లతో మాట్లాడి మెరుగైన పరీక్షలు నిర్వహించి, సరైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీటిపిఎస్ అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య ప్రమాణాలు పెంచుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ రెడ్డిగూడెం సీనియర్ నాయకులు విజయ్ బాబు, ఉయ్యూరు నరసింహారావ, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహ స్వామి, గౌరనేని గాంధీ, డాక్టర్ ఎన్టిటిపిఎస్ సిబ్బంది మరియు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిరం మొదటి వార్షికోత్సవం.

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) మచిలీపట్నం ఈడేపల్లిలో కొలువై ఉన్న అయోధ్య రామమందిరం మొదటి వార్షికోత్స కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని మంగళ తోరణాలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సత్య సాయి సేవాసమితి సేవాదళ సభ్యులు ఈ సందర్భంగా నారాయణ సేవను జరిపించారు. సాయి భక్తులు లలితా సహస్ర నామము విష్ణు సహస్రనామము కాలభైరవ అష్ట కాన్ని పటించారు. ఈ కార్యక్రమంలో గౌర వెంకటేశ్వరరావు, కుమ్మరి జలా చంద్రుడు, గోపాల వెంకటేశ్వరరావు, కుమ్మరి హర్ష, గోపాల సాయిబాబు, బొంకూరి సురేష్, కుమ్మరి రామాంజనేయులు, దేవనూరు మణిబాబు, గౌర హరిబాబు, సాయి సేవాసమితి కన్వీనర్ పోతు కూచి ఆంజనేయకుమార్, వరప్రసాద్, మోహన్, వెంకటలక్ష్మి, రంగనాయకమ్మ, సుంకర గంగా మహాలక్ష్మి మొదలు సాయి భక్తులు పాల్గొన్నారు.

డోకిపర్రుకు వెంకన్న సన్నిధిలో 2న పుష్పయాగం...



గుడ్లవల్లేరు :ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి రెండో తేదీన శ్రీవారి పుష్పయాగం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు బుధవారం తెలిపారు. రెండో తేదీ సాయంత్రం ఐదున్నర నుంచి పుష్పయాగం ప్రారంభం అవుతుందని చెప్పారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ యాగంలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. ఇదిలా ఉంటే మార్చి మూడో తేదీ చంద్ర గ్రహణం పురస్కరించుకుని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఏడున్నర గంటలవరకు దేవస్థానాన్ని మూసి ఉంచనున్నట్లు ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ తెలిపారు.

తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 25): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బుధవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు వెల్లడించారు.

సగర సంగం నాయకురాలు దివంగత కె.పి లక్ష్మీదేవమ్మ కు బిజెపి నేత వడ్డేపల్లి ఘన నివాళి

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ):రాష్ట్ర సగర సంగం గౌరవ సలహాదారులు,స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పీ రాంసాగర్ సతీమణి జగద్గిరిగుట్ట సగర సంగం గౌరవ సలహాదారులు కెపి లక్ష్మీ దేవమ్మ మంగళవారం అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం ఉదయం లక్ష్మీదేవమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని రాజేశ్వరరావు ఆకాంక్షించారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ):శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ఆసక్తి పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్లు కీలకమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.శేరిలింగంపల్లి డివిజన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేటర్ సమక్షంలో పారేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయాలని సూచించారు.విద్యాప్రకాశాలు,వసతులు ఎలా ఉన్నా కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.అత్యంత పేద కుటుంబంలో పుట్టి కృషితో దేశ రాష్ట్రపతిగా ఎదిగిన ఏ.పి.జే.అబ్దుల్ కాలం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి,శేరిలింగంపల్లి మండల విద్యాధికారి వెంకటయ్య, పి.ఆర్.టి.యు టీవిస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు బలవంత రెడ్డి,ఉదయ్ కుమారి,కరుణ, కేశవరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మధుకర్ స్మారక సేవా సమితి కార్యాలయ భవనం శంకుస్థాపన

మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25(వార్తాప్రభ):మధుకర్ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాలయ భవన శంకుస్థాపన మహోత్సవంలో సంఘ పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొని ఆధ్యాత్మికంగా పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా 11 సం.సుపరిపాలన జాయింట్ కన్వీనర్ నర్వ పవన్, జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, సెన్సార్ బోర్డు నెంబర్ రేవతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగలక్ష్మి, జనరల్ సెక్రెటరీ అనూష, శిరీష గిరిధర్ రెడ్డి తదితరులు ప్రముఖంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కృష్ణ రాజు, రమేష్, వైకుంఠం, కామేశ్వరరావు, తోట నరేష్, అమర్నాథ్, హనుమాన్, హరిదార్, అయ్యన్న, మహేష్ మరియూ ఇతర ప్రముఖులు కూడా పాల్గొని శంకుస్థాపనను ఉత్సాహంగా జరిపించారు.ఈ శంకుస్థాపన మహోత్సవం సాంఘిక సేవలకు ప్రోత్సాహకంగా నిలిచి, సమాజం ప్రగతికి దోహదపడే విధంగా చేపడుతున్న కార్యక్రమాలను అందరికీ తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఎన్టీపీసీ పురోగతిని సమీక్షించిన ఆర్ఈడీ!!

● కార్యాచరణ పరిశీలన, మౌలిక వసతుల ప్రారంభం ● ఉద్యోగులు, సంఘాలతో ముఖాముఖి
● భవిష్యత్తు లక్ష్యాలపై ఉన్నత స్థాయి సమీక్ష

పెద్దపల్లి/ ఎన్టీపీసీ: ఫిబ్రవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరిందమ్ సిన్హా బుధవారం రోజున ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులను సందర్శించి, ప్లాంట్ పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రామగుండం కంట్రోల్ రూమ్‌ను సందర్శించి కార్యాచరణ సామర్థ్యాన్ని పరిశీలించడంతో పాటు, నూతనంగా నిర్మించిన తెలంగాణ ప్లాంట్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ కంట్రోల్ రూమ్‌లో ఆపరేటింగ్ టీమ్‌లతో మాట్లాడారు. అనంతరం ఈ సందర్భంగా ప్లాంట్ పనితీరుపై దిశానిర్దేశం చేశారు. యువ ఎగ్జిక్యూటివ్‌లు, యూనియన్లు, అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ నిర్మాణాత్మక చర్చలు జరిపారు. స్టేషన్ హెడ్లు, సెక్షనల్ హెడ్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ప్లాంట్ పనితీరు పారామితులు, భవిష్యత్తు వ్యూహాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. సంస్థలో శ్రేష్ఠతను పెంపొందించడం, ఉద్యోగుల మధ్య సమన్వయం, నిరంతర అభివృద్ధి పట్ల నాయకత్వ అంకితభావాన్ని ఈ పర్యటన చాటిచెప్పింది. రామగుండం ఎన్టీపీసీ ప్రగతి పథంలో సాగడానికి అవసరమైన పలు సూచనలను ఈ సందర్భంగా ఆయన అధికారులకు అందించారు. మొత్తంగా ఈ పర్యటన ప్లాంట్ కార్యకలాపాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా నిలిచింది అని ఎన్టీపీసీ అధికారులు ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

మేయర్ సాబ్.. మీకు మా మద్దతు!!

● వినూత్నంగా సత్కరించిన ట్రాన్స్‌జెండర్లు ● ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి భరోసా ● అభివృద్ధిలో అందరం భాగస్వాములమే ● సామాజిక గుర్తింపు దిశగా ప్రభుత్వం చొరవ ● మేయర్ మహంకాళి స్వామి

పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)మేయర్ సాబ్ మీకు మా సంపూర్ణ మద్దతు అని ఆనందం వ్యక్తం చేస్తూ రామగుండం నగర మేయర్ గా బాధ్యతలు చేపట్టిన మహంకాళి స్వామిని “శక్తి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ”కి చెందిన ట్రాన్స్‌జెండర్లు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మేయర్‌ను కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పూలమాలలతో ఆయనను గౌరవించారు. నూతనంగా ఎన్నికైన మేయర్ పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, నగర అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. దీనికి స్పందనగా, మేయర్ మాట్లాడుతూ..... ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను వారికి సత్వరమే అందేలా చూస్తామని ఆయన భరోసా కల్పించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన గౌరవం, అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి సొసైటీ ప్రతినిధులు ఇ. కామేశ్వరి (ప్రెసిడెంట్), ఎన్.కావ్య (వైస్ ప్రెసిడెంట్), ఆర్.దుర్గ (జాయింట్ సెక్రటరీ), ఎస్.అనుష (ట్రెజరర్), రజిని అలాగే అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొని తమ సమస్యలను కూడా మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. మేయర్ ఇచ్చిన సానుకూల హామీ పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కలయిక స్థానిక రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. అందరినీ కలుపుకుని పోయే మేయర్ పనితీరును పలువురు ఈ సందర్భంగా అభినందిస్తున్నారు.

అన్నదాతల అభివృద్ధికి మార్కెట్ యార్డ్ లు దోహదం

● మార్చి 8 న చైర్మన్ గా అక్కల రిశ్వంతరాయ్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సన్నాహాలు
● కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి

కాజులూరు:ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) అన్నదాతలకు అండగా, వారి అభివృద్ధికి తోడుగా మార్కెట్ యార్డు లు నిలుస్తాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. బుధవారం కాజులూరులో కూటమి పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసన చర్చి సత్యం మాట్లాడుతూ ద్రాక్షారామం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్‌గా అక్కలరిశ్వంతరాయ్‌తో పాటు నూతన డైరెక్టర్ల బృందం మార్చి 8 న ఘనంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఈ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, వ్యవసాయ శాఖ మంత్రి కే అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏఎంసీ చైర్మన్ గా అక్కలరిశ్వంతరాయ్ ప్రమాణ స్వీకారానికి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఏఎంసి చైర్మన్ రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం,వ్యవసాయాభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తోందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుందని తెలిపారు. మార్కెట్ యార్డ్‌ల ఆధునీకరణ, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు, పారదర్శక కొనుగోలు విధానాలు అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తనకు చైర్మన్గా అవకాశం కల్పించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ద్రాక్షారామం మార్కెట్ యార్డ్‌కు నూతన కమిటీ బాధ్యతలు చేపట్టడం ద్వారా రైతులకు మరింత సేవలు అందుబాటులోకి వస్తాయని, ప్రాంతీయ వ్యవసాయ వాణిజ్యానికి కొత్త ఊపిరి పోసే దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కూటమి మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండ వెంకన్న, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) మండల బిజెపి అధ్యక్షులు శివాజీ, డైరెక్టర్లు వళ్ళు అర్జునరావు,రెడ్డి శేషగిరి రావు, కొల్లు వెంకటేశ్వరరావు, గుండారపు శ్రీనివాసరావు, సలాది పుష్పవతి, ఖండవల్లి శ్రీనివాస్, ఓటమి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కలత చెందిన గోదావరిఖని!!

నాగర్ కర్నూల్ ఘటనపై రజక సంఘం నిప్పులు
అగ్రవర్ణాల అరాచకానికి వ్యతిరేకంగా సమరశంఖం
నిందితులను వెంటనే ఉరి తీయాలి
కొండపర్తి సంజీవ్ కుమార్

పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)నాగర్ కర్నూల్‌లో రజక కుటుంబంపై జరిగిన దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనను నిరసిస్తూ, గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ..... అగ్రవర్ణాల ఈ పాశవిక దాడిని తీవ్రంగా ఖండించడమే కాకుండా బడుగు బలహీన వర్గాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి, వారికి పూర్తి భద్రత కల్పించాలని కోరుతూ సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవీందర్, ఉపాధ్యక్షులు జాలిగపు ఐలయ్యతో పాటు పలువురు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. సామాజిక న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, నిందితులకు ఉరిశిక్ష పడాలని నినాదాలు చేస్తూ బాధితులకు న్యాయం చేయాలని ఈ నిరసన ద్వారా గట్టిగా విన్నవించారు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల భేటీ

అక్రెడిటేషన్ జీవోను సవరించాలని వినతి
సానుకూలంగా స్పందించిన మంత్రి

హైదరాబాద్:ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి) జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో ఇండిపెండెంట్, డిజిటల్ మీడియా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు . అక్రెడిటేషన్‌కు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)లో మార్పులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో అక్రెడిటేషన్ నిబంధనలను కాలానుగుణంగా సవరించాల్సిన అవసరం ఉందని వారు మంత్రికి వివరించారు. ప్రత్యేకించి ఇండిపెండెంట్ జర్నలిస్టులు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సరైన గుర్తింపు కల్పించేలా మార్గదర్శకాలను రూపుదిద్దాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. జర్నలిస్టుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని ఐ ఆండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, సిద్దగౌని సుదర్శన్, మేకల కృష్ణ, ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి,ఈ.శ్రీనివాస్ రావు, ప్రభాకర్ సౌదాల, అమర్, ఓయూ శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ అశోక్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు. అక్రెడిటేషన్ జీవో సవరణకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన వైసిపి నేత తన్నీరు

పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 24(వార్త ప్రభ) పెనుగంచిప్రోలు గ్రామంలోని కంఠంనేని కన్వెన్షన్ హాల్ నందు పణితి శ్రీలక్ష్మి-రాంబాబు(లేటు) ల కుమారుడు గోపీచంద్ వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వూట్ల నాగమణి-నాగేశ్వరరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లబోతుల వెంకటేష్, చింతమల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.....

వైజెఆర్ డిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు.

మచిలీపట్నం ఫిబ్రవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని వైజెఆర్ డిఎంఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో యువతి ,యువకులు రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య , మహిళా పోలీస్ స్టేషన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. రామేష్ బాబు, ఈగల్ టీం, సైబర్ క్రైమ్ శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువతను దృష్టిలో ఉంచుకుని సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్ అవగాహన, అక్రమ మానవ రవాణా (ఇమ్మోరల్ ట్రాఫికింగ్), యాంటీ ర్యాగింగ్, మహిళల హక్కులు, పోక్సో చట్టం గురించి వివరంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, ర్యాగింగ్ నేరమని దాని చట్టపరమైన పరిణామాలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, బాలల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం అంశాలను వివరించారు. అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా సమాచారం అందించారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. యువత చట్టాలపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా మారాలని అధికారులు పిలుపునిచ్చారు.

మూలపాడులో వైఎస్ఆర్సిపి సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశం

పాల్గొన్న మైలవరం ఇంచార్జ్ జోగి రమేష్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):మండల పరిధిలోని మూలపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతల వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వస్తున్న జోగి రమేష్ కు యువకులు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటు ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని, కార్యకర్తల ధైర్యం నింపే విధంగా, వారికి బాధ్యత కలిగే విధంగా కమిటీల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల భూలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు గరికపాటి రాంబాబు, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు,వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం.

పిఎస్ లో ఫిర్యాదు చేసిన తండ్రి.

జవహర్ నగర్ ఫిబ్రవరి 25: (వార్తా ప్రభ) యువతి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిజేఆర్ నగర్లో అడ్డుల నాగరాజు తన కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు. ఈనెల 24వ తేదీన తన పెద్ద కుమార్తె అడ్డుల శ్రీవల్లి (19) ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శ్రీవల్లి ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ ఉంది. ఈ మేరకు ఆమె ఆచూకీ కోసం తెలిసిన చోట్ల వెతికినా బంధువుల వద్ద వెతికినా చుట్టుపక్కల వెతికినా ఆమె సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి నాగరాజు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేస్తున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మానవ సేవే సమాజ సేవ గా సమాజ సేవలో భాగస్వామ్యులం అవుదాం..

గుంటూరు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : యువజన వ్యవహారాలు – క్రీడలు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో ఈరోజు గుంటూరు ప్రభుత్వ వైద్యశాల, రైల్వే స్టేషన్, ఏ పి ఎస్ ఆర్ టి సి ప్రాంగణంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించినట్లు యూనివర్సిటీ జాతీయ సేవా పథకం సమన్వయ కర్త ప్రొఫెసర్ వి దివ్యతేజోమూర్తి తెలియచేశారు. ఈ కార్యక్రమం లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపర్డింటెండ్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి మనం, సామాజం అభివృద్ధి లో భాగస్వామ్యం చెందాలని, మన గృహాలే కాకుండా మన చుట్టూ ఉన్నటువంటి విద్యాలయాలు, వైద్య శాలలు, ప్రజా సంచార స్థలాలు, పార్కులు వంటి వాటిని పరిశుభ్రంగా ఉంచ వలసిన బాధ్యత అందరిపైన ఉందని, మానవ సేవే మాధవ సేవ అనే భావంతో సమాజ సేవ చేయాలని చెప్పారు. స్టేట్ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ గారు మాట్లాడుతూ మార్పు అనేది మన దగ్గరనుండే మొదలవ్వాలని, పరిసరాల శుభ్రత లో భాగంగా ప్లాస్టిక్, పనికిరాని చిత్తుకాగితాలు, వ్యర్థ పదార్థాలు వంటి వాటిని తొలగించి మన చుట్టూ ఉన్నటువంటి ప్రాశీగణాన్ని చక్కగా ఉంచుకోవాలని చెప్పారు. యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ కీలకమైన పాత్ర పోషిస్తుందని, మన చుట్టూ ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని, తద్వారా భారత ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ సంకల్పం నెరవేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ యూత్ కో ఆర్డినేటర్ సంజయ్ పర్యవేక్షించారు, టి జె పి ఎస్ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, ఆర్ వి ఆర్ జె సి కళాశాల, జె కె సి కళాశాల 200 మంది ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్" మాసివ్ క్లీనింగ్ "కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గుంటూరు బస్ స్టేషన్ -1 డి యం శ్రీ రామకృష్ణ , సాంబ శివరావు , నరసింహారావు , శ్రీమతి సామ్రాజ్యం ,గుంటూరు జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్,మెడికల్ సాహో ప్రోగ్రాం అధికారి శ్రీమతి కృష్ణ కుమారి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ ధాత్రి కుమారి, సంతోషి కుమారి, డాక్టర్ విజయకుమారి మరియు 200 మంది ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సోషల్ సర్వీస్ సెంటర్

ద్వారకా తిరుమల,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఏలూరు మేత్రాసనంలోని రాళ్లకుంట విచారణ లో గల కోడిగూడెం గ్రామంలో నివాసముంటున్న మానుకొండ భూషణం సావిత్రమ్మ దంపతులు జీవిస్తున్నారు . అయితే మద్యాహ్నం 12 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో నివాసముంటున్న ఇల్లు మొత్తం కాలిపోయి వస్తువులు వివిధ సామాన్లు బట్టలు, వంట సామాగ్రి బీరువా, మంచాలు మరియు కొద్ది మొత్తంలో నగదు అన్నీ కూడా దగ్ధమైపోయాయి అదేవిధంగా మంటలు చెలరేగి స్థానికులు వాటిని ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ కూడా అది సాధ్యపడలేదు ఈలోపే ఇల్లు మొత్తం పూర్తిగా దగ్ధం అవ్వడంతో వారిద్దరు ముసలి వయసు కారణం నిదానముగా బయటకు పరిగెత్తి గ్రామస్తులను ఆశ్రయించారు. తదుపరి ఈ విషయాన్ని వెంటనే తెలుసుకున్న టువంటి ఏలూరు సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది డాక్టర్ ఎన్ కృపానందం, ఎస్ కాసు ఆ ప్రదేశానికి వెళ్లి పరిశీలించి ఆ విషయాన్ని వెంటనే సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ మరియు డైసీస్ ఛాన్సర్ ,రెవరెండ్ ఫాదర్ తాతపూడి ఇమ్మానియేల్ కి తెలియచేయగా ఆయన తక్షణమే మహోగ్ఘనత వహించిన డాక్టర్ పొలిమేర జయరావ్ తండ్రి కి ఆ విషయాన్ని తెలియచేసి వెంటనే నిత్యవసర సరుకులు అయినటు వంటి బియ్యం,వంట సామాగ్రి, బట్టలు మరియు అవసరమైన నిత్యవసర సరుకులు అన్నిటిని కూడా సమకూర్చి స్థానిక విచారణ గురువులైనటువంటి ఫాదర్ ఈ. జీవ రత్నం మరియు సిస్టర్. ఫిలోమీనా, సిస్టర్. జీవ స్థానిక పెద్దలు పండు, పీటర్సన్, తంబి, అబ్రహం, వెంకటేశ్వర రావు గారితో కలిసి ఈ యొక్క సేవా కార్యక్రమాన్ని దగ్గరుండి జరిపించి ఈ సందర్భంగా సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ టీ ఇమ్మానియేల్ మాట గా కృపానందశీ ఎల్లప్పుడూ ఆపదల్లో ఉన్నవారికి సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన హస్తం అందజేస్తుందని అదేవిధంగా వారికి తక్షణమే తగిన సహాయాన్ని తండ్రి కి తెలియజేసి వారి కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందజేస్తామని సభాముఖంగా తెలియజేశారు.

జనసేన సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి: బర్మా ఫణిబాబు పిలుపు

నూజివీడు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో చేపట్టనున్న 'క్రియాశీలక సభ్యత్వ నమోదు' కార్యక్రమాన్ని నూజివీడు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణిబాబు పిలుపునిచ్చారు. ఈ నెల 26వ తేదీ నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఏ పార్టీ చేయని విధంగా జనసేనాని ఈ సభ్యత్వ నమోదును రూపొందించారని కొనియాడారు. నూజివీడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి భారీ స్థాయిలో సభ్యత్వాలు చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈసారి సభ్యత్వ నమోదును మూడు ప్రత్యేక విభాగాలుగా వర్గీకరించినట్లు ఆయన వివరించారు. పార్టీ కోసం నిరంతరం, అకుంఠిత దీక్షతో పనిచేసే కార్యకర్తలకు ఉద్యమి కేటగిరీలో సముచిత స్థానం కల్పిస్తారన్నారు. పార్టీకి దిశానిర్దేశం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి సూచనలు ఇచ్చే వారు సాధక్ని విభాగంలో ఉంటారని, పార్టీకి ఆర్థికంగా మరియు సాంకేతికంగా తోడ్పాటు అందించేవారు ప్రధాత కేటగిరీలో సభ్యత్వం పొందవచ్చుని తెలిపారు. జనసేనాని ఆశయాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ అండగా నిలవాలని, ఈ సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలని బర్మా ఫణిబాబు కోరారు.

బాల్య వివాహాలు,పోక్సో,పోష్ చట్టాలపై అవగాహన కార్యక్రమం

నందిగామ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : బుధవారం స్థానిక బాబూ జగ్గజీవన్ రామ్ భవనం నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారు ద్వాక్రా గ్రామ ఆర్గనైజర్స్, మహిళ సంరక్షణ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, స్కూల్ టీచర్లకు బాల్య వివాహాలు, పోక్సో మరియు పోష్ చట్టలపై పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నందిగామ శిశు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారిణి లక్ష్మి భార్గవి మాట్లాడుతూ బాల వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా బాల్య వివాహాల, పోక్సో మరియు పోష్ చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నవంబర్ 26 నుండి మార్చి 8 వరకు అన్ని పాఠశాలు, కాలేజీలు, చర్చిలు, మసీదులు,దేవాలయాలు మరియు వివిధ శాఖల అధికారులకు బాల్య వివాహాలు మరియు పోక్సో చట్టాలు గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. పౌష్టిక ఆహారం, రక్తహీనత మరియు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వివరించారు.డాక్టర్ శ్రీనివాసరావు గర్భ లింగ నిర్ధారణ చట్టాలను గురించి వివరించారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్ రాజేశ్వరరావు మాట్లాడుతు జిల్లాలో మిషన్ వాత్సల్య స్కీం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.వై జాన్సన్ బాల్య వివాహం చట్టం గురించి వివరించారు. కె కిరణ్ కుమార్ పోక్సో చట్టం గురించి వివరించారు.చందన పోష్ చట్టం గురించి వివరించారు. వాసవ్య మహిళ మండలి అధికారి హృదయ రాజు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూపెర్వైసోర్లు ఇషరత్, శ్రీలత, కరీమా, తారభి, పద్మావతి, శ్రీదేవి, శారద అవుట్ రీచ్ వర్కర్లు ధనలక్ష్మి, రాణి, రేష్మ, ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు, అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

భద్రత పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి: రవాణా అధికారి శ్రీనివాసరావు

అమలాపురం,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పాఠశాల బస్సులకు అన్ని విధాల అర్హులైన వాహన డ్రైవర్ లను మాత్రమే నియమిస్తూ పిల్లల భద్రత పట్ల అప్రమత్తతో వ్యవ హరించాలని జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు పాఠశాల యాజమాన్యాలకు పేరెంట్ కమిటీలకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు పాఠశాల , కళాశాలల యజమానులు విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు పోలీసు రవాణా విద్యా శాఖల సంయుక్త సమావేశం బడుగుల భద్రతా బాధ్యతా అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా డి టి ఓ మాట్లాడుతూ పిల్లల భద్రత మొదటి ప్రధాన బాధ్యత తీసుకుంటూ బస్సు భద్రతా నిబంధనలు,పూర్తిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో ఉండాలన్నారు; బ్రేకులు,టైర్లు,లైట్లు అన్నీ సరిగ్గా పనిచేయాలన్నారు. అత్యవసర ద్వారాలు, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు సహా యక సిబ్బంది (అసిస్టెంట్), ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పని సరిగా ఉండాలన్నారు. డ్రైవర్లు, యాజమాన్యాల బాధ్యతలుపై సమీక్షిస్తూ విద్యా సంస్థలు అనుభ వజ్ఞులైన డ్రైవర్లను మాత్ర మే నియమించాలని అతివేగం,సెల్‌ఫోన్ ఉపయోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఓవర్‌లోడింగ్ నిషేధమని రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించితే సీజ్ చేసి, జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల సహకారం పిల్లలు బస్సు ఎక్కే ఇంటికి వచ్చే సమయంలో పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం 185 జి లోని 32 నిబంధన లను తప్పనిసరిగా అను సరించాలన్నారు. 40 మంది పిల్లలు ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటా యన్నారు. 2011 మోటార్ వాహనాల చట్టాన్ని తప్పని సరిగా పాటించాలన్నారు. బడి బస్సు పిల్లలను ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి ఇంటికి సురక్షితంగా తీసుకెళ్లే ముఖ్యమైన వాహనం అన్నారు. అందువల్ల బస్సు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బస్సు డ్రైవర్ బాధ్యతలు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.వేగ పరిమితిని మించకూడదన్నారు. పిల్లలు ఎక్కే/దిగే సమయంలో పూర్తిగా ఆపి జాగ్రత్తగా చూడాలన్నారు వాహనం ఫిట్‌నెస్, బ్రేకులు,సిగ్నల్స్ సరిగా ఉన్నాయో చూసుకోవాలన్నారు. బస్సులో సహాయకుడు అటెండర్ ఉండేలా చూడాలన్నారు.సీసీటీవీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్ని మాపక పరికరాలు ఏర్పా టు చేయాలన్నారు. తల్లి దండ్రులకు భద్రతా మార్గదర్శకాలు తెలియజేయాల న్నారు.తల్లిదండ్రుల బా ధ్యతలు గూర్చి చెబుతూ పిల్లలకు బస్సు నియమాలు నేర్పించాలన్నారు. సమయానికి బస్సు స్టాప్ వద్ద ఉండేలా చూడాలన్నా రు.కిటికీ బయటకు చేతులు,తల బయట పెట్టకూడదన్నారు. బస్సు పూర్తిగా ఆగిన తర్వాత మాత్రమే ఎక్కా లి,దిగాలన్నారు.బడి బస్సు భద్రత ఒకరి బాధ్యత కాదని డ్రైవర్, పాఠశాల, తల్లిదండ్రులు, విద్యార్థులు, అందరూ కలిసి పిల్లల ప్రాణ భద్రతను చేపట్టాలన్నారు. భద్రతే ప్రథమ కర్తవ్యమ మని,బడి బస్సు ప్రమా దాల నివారణ చర్యలు బలోపేతం చేయాలన్నారు. రవాణా శాఖ ప్రతి ఏటా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి బస్సుల సామర్థ్యం,అత్యవసర ద్వారాలు,అగ్నిమాపక పరికరాలు తనిఖీలు చేస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటుందన్నారు ఎమర్జెన్సీ ద్వారాలు, బ్యాగ్ స్థానాలు ఏర్పాటు చేయా లి,సీటింగ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఎక్కించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్ ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు రాజేంద్రప్రసాద్ ,వంశీధర్, పాఠశాల యజమాన్యాలు పోలీసు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి ని భారత ప్రభుత్వం గుర్తించాలి

-ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి

గిద్దలూరు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : మార్కాపురం జిల్లా కొమరోలు మండలంలోని ఉన్నత పాఠశాలలు అన్నిటికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు భారత ప్రభుత్వం ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని గుర్తించి భారత ప్రభుత్వం తరపున భారతరత్న ఇవ్వాలని చేసే కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొమరోలు మండలంలోని రాజుపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్రె వెంకట చంద్రశేఖర్ కి కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లూరి శివనాగేశ్వరరావు కి అల్లినగరం ప్రధానోపాధ్యాయులు మామిడి పద్మజకి కొమరోలు పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేపీ చిన్న గురవయ్యకు యస్ బి ఎన్ ఆర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సుబ్బారెడ్డి కి తాటిచెర్ల మోటు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాలు అందించారు. అనంతరం బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆయన జయంతిని వర్ధంతిని అధికారికంగా ప్రకటించి ఆయనకు గుర్తింపు ఇవ్వాలని అదేవిధంగా రెండు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా అన్ని శాఖలలోనూ ఆయన యొక్క జయంతిని వర్ధంతిని నిర్వహించాలని కోరారు. ఆనాడు భారత దేశంలో ఉండేటువంటి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు మనకు ఉండే సంపదను దోచుకోవడము అంగ్లేయులు యొక్క దౌర్జన్యాలను తట్టుకోలేక యువకుడైన ధైర్యవంతుడైన సాహసోపేతుడైన వీర సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎదురు తిరిగి అన్యాయాన్ని అడ్డంగా తెగ నరికి నటువంటి వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని తెలిపారు చెదలు పడితే పురుగుమందు కొట్టి పారదోలినట్టు మన దేశానికి పట్టిన ఆంగ్లేయులు చెదలను తరిమే ఉద్దేశంలో ఆయన విరోచితమైనటువంటి పోరాటం చేసి మా దేశం తిండి తింటూ మా దేశంలో గాలి పీలుస్తూ మా వాళ్ళ శ్రమను దోచుకుంటూ మా మీద పెత్తనం చెలాయించడానికి మీరు ఎవర్రా అని ఎదురు తిరిగిన గొప్ప వ్యక్తిని ప్రస్తుతం యువతకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరిగే అవినీతి అక్రమాలు అన్యాయము జరుగుతుంది కాబట్టి మంచి విద్యను అందుకొని ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలాగే ధైర్యంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరసింహారెడ్డి డైలాగ్స్ ను అందరూ నేర్చుకుని ధర్మం కోసం ఈ దేశం కోసం పాటుపడే శక్తి సామర్థ్యాలను అలవర్చుకొని ముందుకు నడుస్తూ పేరు ప్రఖ్యాతులతో మన ప్రాంతంలో విద్యార్థుల యొక్క నడవడికను అందరికీ ఆదర్శంగా ఉండే విధంగా ఉపాధ్యాయులు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి మిత్రమండలి క్లబ్ గిద్దలూరు ప్రెసిడెంట్ శివపురం హరికృష్ణ శ్రీ వీరబ్రహ్మేంద్ర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె పి పెద్ద గురవయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భానుశంకర్ భీమేశ్వరస్వామి దేవస్థానంకు వితరణ

గుడివాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : చైతన్య పాఠశాల వ్యవస్థాపకుడు పెద్దప్రోలు వీరవెంకట భానుశంకర్రావు అయన భార్య విజయభారతికుమారి జ్ఞాపకార్థం బుధవారం బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు రూ.1016 రూపాయల చెక్కును తెలుగుభాషా వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.పి ప్రసాద్‌తో కలిసి దేవస్థానం ఈ.వో వేణుగోపాలరావుకు అందించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పట్టపు చిన్న దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యుడు సాంబశివరావు, దాతలు భార్గవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో..

పెనుగంచిప్రోలు మండలంలో మాదక ద్రవ్యాల రహిత మండలం..

పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలం లోని నవాబుపేట గ్రామంలో డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా ప్రారంభించారు.మాదకద్రవ్యాల వద్దు బ్రో అంటూ సైకిల్ యాత్ర చేసుకుంటూ వస్తున్న మహిళా పోలీసులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సైకిల్ యాత్ర చేసుకుంటూ వస్తున్న మహిళా పోలీసులకు పూల వర్షం కురిపిస్తూ,కోలాట నృత్యాల నడుమ, హారతులు పడుతూ గ్రామస్తులు అపూర్వ స్వాగతాలు పలుకుతున్నారు. తమ గ్రామాల్లోని యువతి యువకులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు 30 రోజులుగా 450 కిలోమీటర్ల పైగా సైకిల్ యాత్ర చేసుకుంటూ వచ్చి అవగాహన కల్పిస్తున్న వారి మహిళా పోలీసులకు ఈ కార్యక్రమం చేపట్టిన విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. అలాగే డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు సైకిల్ యాత్ర తో పెనుగంచిప్రోలు మండలం లోకి వచ్చిన మహిళా పోలీసులకు వారి తో పాటు సైకిల్ తొక్కుతూ పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య స్వాగతం పలికారు., వీరితో పాటు నవాబు పేట గ్రామానికి సైకిల్ యాత్ర తో విచ్చేసిన మహిళా పోలీసు లకు హరతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు.... ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సి ఐ. వెంకటేశ్వరరావు, ఎస్ ఐ అర్జున్ మరియు పోలీస్ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు...

పొంగులేటి విజయలక్ష్మి భౌతిక కాయానికి నివాళ్ళు అర్పించని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పొంగులేటి విజయలక్ష్మి భౌతిక కాయానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నివాళులర్పించారు. బుధవారం స్థానిక నాగవరపాడులోని దళిత నాయకుడు పొంగులేటి జయరాజు భార్య విజయలక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్యంతో విజయవాడ అసుపత్రి చిక్సిత పొందుతు మంగళవారం మృతి చెందారు. అమె మరణ వార్తను తెలుసుకుని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పొంగులేటి జయరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం చెప్పారు. అయనతో పాటు కూటమి నాయకులు పూలమాలతో నివాళులు అర్పించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గుత్తా చంటి, సింగాల రాధాకృష్ణ, వేశపోగు ఇమ్మానుయేలు, మెరుగు మోజెస్, డేవిడ్, కనకాంబరం, వసంతవాడ దుర్గారావు, అందుగుల ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

గోజురియో కరాటే పోటీలో డా॥కె.కెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఇటివల నడదవోలులో గోజురియో కరాటే పోటీలలో డా॥కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బాలుర వ్యక్తిగత కటా విభాగంలో కె.జివితేష్, డి.అభిరామ్, కె.సాయిచరణ్‌లు ప్రథమస్థానంలో, బాలికల వ్యక్తిగత కటా విభాగంలో సిహెచ్ భవగ్య ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్స్ పి.లక్ష్మీప్రసాద్, సత్యరామ్, జ్యోతి, ప్రశాంతిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో బహుమతులు సాధించడానికి కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు కృషి మరవలేనిదన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కే.శే. ఐలాపురం వెంకయ్యకు శాలివాహన నాయకుల ఘన నివాళి

పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు గ్రామంలో కీర్తిశేషులు ఐలాపురం వెంకయ్య కి కుమ్మరి శాలివాన సంఘం పెనుగంచిప్రోలు గ్రామ కుమ్మర్ల తరఫున ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సముద్రాల లక్ష్మణరావు, బాడిస చిన్న మీరయ్య, పాడిశ పాపారావు బాడిస కుటుంబరావు సముద్రాల వీర రాఘవులు పాడిస వెంకటకృష్ణ సముద్రాల బుజ్జి పోరండ్ల పూర్ణచంద్రరావు మరియు కుల సభ్యులు పాల్గొన్నారు..

ఆతిథ్యానికి ఆభరణం... ఆత్మీయతకు ఆదర్శం

● ఎంత ఎదిగినా ఒదుగుతూ.. ఆత్మీయత పంచుతూ.. ● పదవంటే వినయ, విధేయతలే అలంకారమని చాటిన మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు ● ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి సుభాష్ కుటుంబం

అమరావతి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : నవ్యాంధ్రప్రదేశ్ రథసారధి, స్వర్ణాంధ్ర సృష్టికర్త, దేశ రాజకీయల్లో ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ కలిగిన సీఎం నారా చంద్రబాబు నాయుడు తనయుడు.. ఐటీ, విద్యాశాఖ, మానవ వనరుల శాఖ మంత్రి.. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వంటి స్థాయిలో ఉన్నా సరే.. మచ్చుకైనా ఎక్కడా గర్వం లేదు..హంగూ..ఆర్భాటము అసలే లేదు.. వయసులో చిన్నవాడైనా.. గొప్ప మనసున్న వాడు.. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమనే పెద్దల మాటలను తూచా తప్పకుండా పాటించే మా అభిమాన నాయకుడు నారా లోకేష్ అంటూ రాష్ట్ర మంత్రులు.. ఎంపీలు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ అతిధి మర్యాదకు, ఆప్యాయతకు ఫిదా అయ్యారు. మంగళవారం రాత్రి ఉండవల్లి నివాసం వేదికగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు రాజకీయ వేదికలా కాకుండా ఒక కుటుంబ సమ్మేళనంగా, స్నేహ సౌహార్దాల సందడిగా అద్భుతంగా నిలిచింది. అతిథి దేవోభవ భావంతో స్వాగత విందుకు విచ్చేసిన ప్రతి అతిథిని వ్యక్తిగతంగా పలకరించి, హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ చూపిన ఆతిథ్య గౌరవం అందరినీ ఆకట్టుకుంది. నాయకుడిగా కాకుండా .. ఇంటి పెద్దగా, కుటుంబ సభ్యుడిగా ఆతిథ్యాన్ని అందించడం ప్రత్యేకతగా నిలిచింది. అక్కడకు వచ్చిన చిన్నారులతో ముసి ముసి నవ్వులు ..చిలిపి క్షణాలు... చిరునవ్వుల జల్లులుతో తడిసి ముద్దయ్యారు. మంత్రి లోకేష్ చిన్నపిల్లలను ఎత్తుకుని ముద్దు చేస్తూ.. హై-ఫై ఇస్తూ, వారితో సరదాగా ముచ్చటిస్తూ గడిపిన క్షణాలు విందుకు వచ్చిన కుటుంబాలకు మరపురాని అనుభూతిని ఇచ్చాయి. మంత్రి లోకేష్ స్నేహసౌమ్య స్వభావం ఆత్మీయ విందులో ఆనంద వాతావరణాన్ని నింపింది. మహిళల గౌరవార్థం మంగళగిరి చేనేత శాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన చేనేత చీరలను కానుకగా ఇచ్చి, మహిళలను తోబుట్టువులుగా భావిస్తూ చేనేత పట్టు చీరలు అందజేయడం ద్వారా మహిళా గౌరవానికి ప్రతీకగా నిలిచారు. సంప్రదాయం, సంస్కృతి, సోదర భావం..ఈ మూడు విలువలను ఒకే కానుకలో ప్రతిబింబింపజేసిన తీరుకు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పదవి ఉన్నతమైనా... మనసు మరింత వినయమని ప్రశంసించారు. అత్యంత కీలక శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆడంబరాలు లేకుండా ప్రతి అతిథితో సాదాసీదాగా, సమానంగా మెలగడం అందరినీ ఆశ్చర్యపరిచింది. నాయకత్వంలో వినయం, వ్యవహారంలో మానవత్వం, వ్యక్తిత్వంలో ఆత్మీయత మంత్రి లోకేష్ తీరును ప్రముఖులు ప్రశంసించారు. ఆత్మీయ విందు ఆద్యాంతం రాజకీయ వేదికలా కాకుండా కుటుంబ వేడుకలా సాగి ఆత్మీయ విందు పరస్పర అనుబంధాలను మరింత బలపరిచింది. నాయకుడు అతిథి అనే దూరాన్ని తొలగించి కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ఆప్యాయతను సృష్టించగలిగిన అరుదైన సందర్భమని విందులో పాల్గొన్నవారు పేర్కొన్నారు. పదవులు వ్యక్తిని గొప్పవాడిని చేయవు... వ్యక్తిత్వమే పదవిని గొప్పదాన్ని చేస్తుంది అనే సత్యాన్ని తన ఆత్మీయ ఆతిథ్యంతో మంత్రి నారా లోకేష్ మరోసారి చాటిచెప్పారు.

మంత్రి వాసంశెట్టి సుభాష్ కుటుంబంతో మంత్రి లోకేష్.. ఈ ఆత్మీయ విందులో మంత్రి వాసంశెట్టి సుభాష్ దంపతులు, ఇద్దరు పిల్లలు,మంత్రి తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, పాల్గొన్నారు. మంత్రి లోకేష్ ను ఎంతగానో అభిమానించే మంత్రి సుభాష్, వారి కుటుంబ సభ్యులతో మంత్రి లోకేష్ పలు విషయాలు ఆసక్తికరంగా అడిగి తెలుసుకున్నారు. మంత్రి సుభాష్ కవల పిల్లలు ఇద్దరితో మంత్రి లోకేష్ సమయం వెచ్చించి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్, లోకేష్ తనయుడు దేవాన్ష్ చిత్రపటాన్ని బహుమతిగా అందచేయగా, వాసంశెట్టి సత్యం భగవద్గీతను బహుమతిగా అందజేశారు. అనంతరం రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి సుభాష్ వ్యక్తిగతంగా చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు, అలాగే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు మంత్రి లోకేష్ తెలుసుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాల పార్లమెంటు నియోజక వర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుటుంబాలతో సహా హాజరయ్యారు.

తారకరామ ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేయాలి

● రూ.4.05 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం ● 1988లో 'తారకరామ'కు శ్రీకారం ● తారకరామ ఎత్తిపోతల పథకం ద్వారా 13,800 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ● గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన పథకం ● భూసేకరణ చేసి పథకాన్ని గన్నవరం వరకు పొడిగించాలి ● అసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

మైలవరం,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : మెట్ట ప్రాంతమైన మైలవరం నియోజకవర్గానికి సాగునీటి వరప్రదాయిని తారకరామ ఎత్తిపోతల పథకం నిర్వహణకు నిధులు విడుదల చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బుధవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తారకరామా ఎత్తిపోతల పథకం అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని జి.కొండూరు, మైలవరం, విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు అప్పట్లో దివంగత నేత నందమూరి తారక రామారావు పేరుతో తారకరామా ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారని వెల్లడించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడవ జోన్ పరిధిలో మైలవరం ప్రాంతం చివరలో ఉన్న కారణంగా ఆయకట్టుకు సకాలంలో సాగునీటి సరఫరా విడుదల కాక అప్పటి జలవనరుల శాఖ మంత్రి కెఈ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి వసంత నాగేశ్వరరావు చొరవతో తారకరామ ఎత్తిపోతల పథకానికి 1988లో శ్రీకారం చుట్టారని అన్నారు. కృష్ణాజలాలను తారకరామ ఎత్తిపోతల పథకంలోని పంపింగ్ స్కీం మోటర్లతో కుడి, ఎడమ కాలువలకు ఎత్తిపోయడం ద్వారా 56 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో పథకానికి రూపకల్పన చేశారన్నారు. దీన్ని 13,800 ఎకరాలకు పరిమితం చేసి, 6 లిఫ్ట్ ఇరిగేషన్లతో 14 మోటార్ల తో ప్రారంభించగా కాలక్రమేణా రైతులకు సాగు నీరు అందించలేని దుస్థితికి వచ్చిందన్నారు. మెట్టప్రాంత రైతులందరూ ఈ పథకం పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారని తెలియ జేశారు. 2019 లో తాను శాసనసభ్యునిగా ఉండి రైతుల అవస్థలు చూసి అప్పటికప్పుడు రూ.75 లక్షలతో తాత్కాలికంగా మరమ్మతు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. దీనికి సంభందించిన బిల్లులు ఇవ్వాలని కూడా అప్పట్లో జగన్మోహన్ రెడ్డి కి విన్నవించినా బిల్లులు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 ఫిబ్రవరిలో బిల్లులు చెల్లించారని తెలిపారు.

గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన పథకం: గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా తారకరామా ఎత్తిపోతల పథకం నిరుపయోగం గా మారిందన్నారు. కేవలం నాలుగైదు మోటార్లు మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయన్నారు.దీన్ని పూర్తిగా అభివృద్ధి చేసి తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు రూ.4.05 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు పంపారని వెల్లడించారు.దీనికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని కోరారు.అలాగే ఈ పథకాన్ని గన్నవరం వరకు సాగునీటి ని సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో అప్పటి శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ కాలువ గా రైతులు నామకరణం చేసుకుని విజయవాడ రూరల్ మండలం పరిధిలోని కొత్తూరు తాడేపల్లి వరకు కాలువను ఏర్పాటు చేసి అక్కడ అర్ధంతరంగా నిలిపివేశారన్నారు.భారీగా వర్షాలు పడితే ఈ కాలువ పరిసరాల్లో పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. భూసేకరణ చేసి ఈ కాలువ కూడా చివర వరకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ప్రభుత్వాన్ని కోరారు.

ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం..

– దివ్యాంగుని సంకల్పానికి కలెక్టర్ లక్ష్మీశ భరోసా!

విజయవాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడు స్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. "జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం" అని భరోసా ఇచ్చారు. సమాజంలో అవకాశాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

సూర్యఘర్‌తో సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ

● పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఇంధనాన్ని వృధా చేస్తే డబ్బును వృధా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ - సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని, అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. పీఎం సూర్యఘర్ ద్వారా రాయితీతో ఏర్పాటుచేసుకున్న సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థ ద్వారా వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుందన్నారు. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

రాయనపాడు శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

● విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యం

విజయవాడ రూరల్,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండల పరిధిలోని రాయనపాడులో చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వేద పండితులు వేద మంత్రోచ్ఛారణ ల మధ్య విగ్రహాల ప్రతిష్ఠ అత్యంత వైభవంగా జరిగింది.ఈ విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త కోగంటి సత్యనారాయణ(సత్యం) విచ్చేశారు.ఈ సందర్భంగా కోగంటి సత్యం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం రాయలపాడు గ్రామ పెద్దలు కాటమనేని నాగేశ్వరావు,తలారి సాంబశివరావు, మాజీ సర్పంచ్ పోలసాని వాసు, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలంనేని సాంబశివరావు,మల్లాది వెంకటేశ్వరరావు, కాటమనేని కళ్యాణి, అంగిరేకుల రమాదేవి ఎంపీటీసీ తదితరులు కోగంటి సత్యనారాయణ (సత్యం)ని శాలువాతో సత్కరించారు.

అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలి : కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : అన్నా క్యాంటీన్లను సక్రమంగా నిర్వహించాలని, ఎటువంటి లోపాలు ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరంలోని స్విమ్స్ కూడలి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాధ్యాహ్నం భోజనం చేస్తున్న వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. అన్నం వృధా చేయకుండా తగినంత తీసుకోవాలని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్క టోకెన్ మాత్రమే తీసుకోవాలని సూచించారు. వచ్చేవారికి నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. ప్రజల నుండి ఎటువంటి పిర్యాదులు అందకుండా జాగ్రత్తగా శుభ్రమైన ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు.

లేగ దూడల అందాల పోటీలు..!

కోడూరు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం రాష్ట్ర గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు.

ఉయ్యూరులో మార్చి 1న శ్రీనివాస కళ్యాణం

గుడ్లవల్లేరు,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ఉయ్యూరు పట్టణంలో మార్చి ఒకటో తేదీన శ్రీ శ్రీనివాస కళ్యాణం జరుగనుంది. గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆ దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధా రెడ్డి దంపతులు బుధవారం తెలిపారు. ఉయ్యూరులోని రిలయన్స్ స్మార్ట్ వెనుక కాటూరు రోడ్‌లోని గ్రౌండ్‌లో శ్రీ భూ సమేత శ్రీనివాస స్వామి వారి భక్తానుగ్రహ విశేష కల్యాణ మహోత్సవం ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వీక్షించి స్వామి వారి కపకు పాత్రులు కావాలని వారు కోరారు.

పరస్పర సహకారం అవసరమన్న ఎస్ఐ అర్జునరాజు

విస్సన్నపేట,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో చిరు వ్యాపారులు సహకరించాలని ట్రాఫిక్ రద్దీ లేకుండా తమ వ్యాపారాలు సాగించుకోవాలని ఎస్ ఐ అర్జునరాజు తెలియజేశారు. వాహనదారులకు పాదచారులకు ఇబ్బంది లేకుండా తమ వ్యాపారాలు చేసుకోవాలని వాహనాలను ఇతర వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉంచరాదన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న సింగిల్ విండో మాజీ చైర్మన్ ఈశ్వరయ్యను ఆయన నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్.

-పులివెందుల,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) :

డ్రగ్స్ రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత

● డ్రగ్స్ పై అవగాహన సైకిల్ ర్యాలీలో సందడి చేసిన హీరో సుమన్

● జాతర ను తలపించిన డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ

నందిగామ,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : ప్రముఖ సినీ హీరో సుమన్ పట్టణంలో జరిగిన డ్రగ్ రహిత అవగాహన సైకిల్ ర్యాలీలో పాల్గొని తన సంఘీభావాన్ని తెలిపారు.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు అధ్వర్యంలో 30వ రోజుకు చేరిన డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ బుధవారం నందిగామ కు చేరుకుంది.పోలీస్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్స్ పై అవగాహన సైకిల్ ర్యాలీ నందిగామ మండలం లోకి వచ్చిన సందర్భంగా నందిగామ పోలీస్ వారు ఘన స్వాగతం పలికారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం పలువురు పోలీస్ ఉన్నత అధికారులు, దేవాదాయ శాఖ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత అధికారులు, రాజకీయ నాయకులు, విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువతి - యువతులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపార వేత్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

పెడన,ఫిబ్రవరి 25 (వార్తాప్రభ) : పెడన మండలం లోని నందమూరు అచ్చయ్య వారిపాలెం లో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న బి టి రోడ్ స్కూల్ ప్రహరీ మరుగుదొడ్ల నిర్మాణ పనులను బుధవారం నాడు ఎంపీడీఓ అరుణ పరిశీలించారు.పనులు నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి కొల్లిపర జానకి కూడా ఎంపీడీవో వెంట ఉన్నారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188